RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక


తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలాల వారీగా విలేకరులు కావలెను.



Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 153 పేజీలు: 08 మంగళవారం18నవంబర్2025




# వాట్సాప్‌లో మీ-సేవ

**ప్రజా గొంతుక డెస్క్** ఇక మీదట పదేపదే మీ-సేవ సెంటర్లకు వెళ్లకుండా ఆ సేవలన్నీ వాట్సాప్ ద్వారానే అందించనుంది. చాలా మంది కులం పత్రాలు, ఇన్ కమ్, లోకల్ క్యాండిడెట్, మొదలైన పత్రాల కోసం మీసేవ చుట్టు తిరుగుతుంటారు. ఈ క్రమంలో.. రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇక నుంచి మీ-సేవ సెంటర్లో దరఖాస్తు చేసుకున్న అనంతరం అందుకు సంబంధించిన అన్ని అప్‌డేట్స్ తమ తమ వాట్సాప్ లోనే చెక్ చేసుకోవచ్చు.పదేపదే మీ-సేవ సెంటర్లకు వెళ్లకుండా ఆ సేవలన్నీ వాట్సాప్ ద్వారానే అందించనుంది. మీ-సేవ సెంటర్లో దరఖాస్తు చేసుకున్న అనంతరం అందుకు సంబంధించిన అన్ని అప్‌డేట్స్ వాట్సాప్ లోనే చెక్ చేసుకోవచ్చు. దరఖాస్తు చేసిన సర్టిఫికెట్ ఆమోదం పొందిందా? లేకపోతే రిజక్ట్ అయ్యిందా..? అదే ఒకవేళ అప్రూవ్ అయితే సర్టిఫికెట్‌ను వాట్సాప్ లోనే డౌన్లోడ్ చేసుకోవచ్చు. ఈ సర్వీసుల్ని రేవంత్ రెడ్డి సర్కారు మంగళవారం ఈ సేవలను ప్రభుత్వం అధికారికంగా లాంచ్ చేయనున్నది.

# డిసెంబర్ లో స్థానిక సమరం..


## రెండేళ్ల ప్రజా పాలనపై వారోత్సవాలు



**ప్రజా గొంతుక డెస్క్** డిసెంబర్ 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ప్రజాపాలన వారోత్సవాలు నిర్వహించాలని కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు అవుతున్న నేపథ్యంలో తమ ప్రభుత్వం ప్రజల కోసం ఏం చేసిందనే విషయాన్ని ప్రజాపాలన వారోత్సవాల్లో వివరించాలని మంత్రివర్గం తీర్మానించింది. గ్రామ స్థాయిలో ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రచారం చేసి.. లోక్‌బాడీ ఎన్నికల్లో జయకేతనం ఎగురవేయాలని నిర్ణయించింది. ప్రజాపాలన వారోత్సవాలు పూర్తయిన తరువాత డిసెంబర్ రెండో వారంలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసే అవకాశం ఉంది. డిసెంబరు రెండో వారంలో స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని తెలంగాణ మంత్రి వర్గ సమావేశం నిర్ణయించినట్లు తెలిసింది. తొలుత డిసెంబరులో పంచాయతీలకు ఎన్నికలను నిర్వహించాలని నిర్ణయించింది. ఈ ఎన్నికలు ముగిసిన తర్వాత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను నిర్వహించాలని, ఆ తర్వాత మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలను నిర్వహించాలని తెలంగాణ మంత్రి వర్గ సమావేశంలో నిర్ణయించినట్లు సమాచారం. డిసెంబరు రెండో వారంలో స్థానిక సంస్థల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశముంది.

# సౌదీ బస్సు ప్రమాదం.

**ప్రజా గొంతుక డెస్క్** సౌదీ అరేబియాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఘోర విషాదం చోటు



చేసుకుంది. హైదరాబాద్ విద్యానగర్‌కు చెందిన రిటైర్డ్ రైల్వే ఉద్యోగి నసీరుద్దీన్ కుటుంబానికి చెందిన 18 మంది సభ్యులు ఈ ప్రమాదంలో మృతి చెందారు.



# ఏపీలో ఒక్కో రైతు ఖాతాలో రూ.7000

**ప్రజా గొంతుక డెస్క్** ఈనెల 19న రైతుల ఖాతాల్లో రూ.7000 జమ చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ రెండో విడత రూ.2000, రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం రూ.5000 కలిపి.. మొత్తం రూ.7000 చొప్పున జమ చేయనున్నారు. సీఎం చంద్రబాబు కడప జిల్లాలో ఈ పథకాన్ని ప్రారంభించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 48 లక్షల మంది రైతుల ఖాతాల్లో ఈ నగదు జమ కానుంది.



# వైద్య ఆరోగ్య శాఖలో 7 వేల ఉద్యోగాలు

**ప్రజా గొంతుక డెస్క్** తెలంగాణ నిరుద్యోగులకు వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గుడ్ న్యూస్ చెప్పారు. వైద్య ఆరోగ్య శాఖలో ఏడు వేల పోస్టులు భర్తీ చేయనున్నట్లు ఆయన ప్రకటించారు .ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను సోమవారం ఆయన విడుదల చేశారు. ప్రభుత్వ హాస్పిటల్లలోని 1,284 ల్యాబ్ టెక్నీషియన్ పోస్టుల భర్తీకి గతేడాది చివరిలో మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డు నోటిఫికేషన్ విడుదల చేసింది. దీనికి 24,045 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, 23,323 మంది బోర్డు నిర్వహించిన పరీక్షకు (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్) హాజరయ్యారు.



# నిందితులను వదిలిపెట్టే ప్రసక్తే లేదు

**ప్రజా గొంతుక డెస్క్** నిందితులను ఎక్కడున్నా వదిలిపెట్టే ప్రసక్తే లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. ఢిల్లీ పేలుళ్ల ఘటనపై తీవ్రంగా స్పందించారు. దేశంలో ఈ తరహా ఉగ్రచర్యలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదలబోమని హచ్చరించారు.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ఉగ్రవాదాన్ని దాని మూలాల నుండి నిర్మూలించడమనేది తమ సమిష్టి నిబద్ధత అని పేర్కొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు     చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం18నవంబర్2025



## మత్స్యకారుల ఉపాధి, జీవన ప్రమాణాల కోసం ఉచిత చేప పిల్లల విడుదల

–బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్కుత్బుల్లాపూర్ నవంబర్ 17 ( ప్రజా గొంతుక )దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బౌరంపేట్ లోని పెద్ద చెరువు వద్ద జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఉచిత చేప పిల్లల విడుదల" కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై సుమారు 1.27 లక్షల చేప పిల్లలను చెరువులోకి విడిచిపెట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... చెరువులపై ఆధారపడి జీవనం కొనసాగించే గంగపుత్రులు, ముదిరాజ్ ల ఆర్థిక ఉన్నతికై రూపొందించబడినదే చేప పిల్లల పంపిణీ కార్యక్రమమన్నారు.కుల వృత్తులు పునరుజ్జీవనం ద్వారానే జీవన మనుగడ సాధ్యమని నమ్మిన నాయకులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. అనంతరం నిర్మాణ దశలో ఉన్న కమ్యూనిటీ హాల్ పనులను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పరిశీలించి కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నా పూర్తి సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో–ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డీఎఫ్ఓ సుకీర్తి, మేడ్చల్ జిల్లా గ్రంధాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మురళీ యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ కాపర్తి మోహన్ కృష్ణ, డైరెక్టర్లు రాము, సంతోషి, సత్యవతి, మత్స్యపారిశ్రామిక సహకార సంఘం బౌరంపేట్ అధ్యక్షులు మన్నె బాల్ రాజ్ ముదిరాజ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు భాగయ్య, ప్రధాన కార్యదర్శి మన్నె శేఖర్, ఉపాధ్యక్షులు దుగురి సత్యనారాయణ, సభ్యులు చింత మల్లేష్, బిక్షపతి, గడిల మల్లేష్, గడిల సత్యనారాయణ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## బీసీ ఎస్సీ ఎస్టీ ఆవిర్భావ సదస్సును విజయవంతం చేయండి

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు ఖమ్మం జిల్లా కేంద్రంగా గుర్రం జగన్ మోహన్ రావు గార్డెన్స్ ప్రాంగణంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ ఆవిర్భావ సదస్సు ఈ నెల 30న జరిగనుంది.కావున బీసీ ఎస్సీ ఎస్టీల ప్రజలు మేధ్నాలు, జర్నలిస్టులు, కవులు కళాకారులు, మహిళా సంఘాలు ,వివిధ రాజకీయ పార్టీల బీసీ ,ఎస్సీ, ఎస్టీల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ ఈ రోజు తల్లాడ పోలీసు స్టేషన్ పరిధిలో వివిధ బీసీ ఎస్సీ,ఎస్టీల, సంఘాల ఆధ్వర్యంలో బీసీ, ఎస్సీ,ఎస్టీల ఆవిర్భావ సదస్సు కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది . తల్లాడ ఎస్ఐ ఎన్. వెంకటకృష్ణకు సదస్సు ఆవశ్యకతను వివరించారు.ఈ కార్యక్రమంలో వివిధ బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో బీసీలంతా ఏకతాటిపై ఐక్యంగా కదలాలని, రేపు జరగబోయే శీతాకాల సమావేశాల్లోనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ను తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చి బీసీ, సమాజానికి న్యాయం చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ సదస్సు బీసీ ల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని బీసి నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీల సంఘాల నాయకులు కోడూరి వీరకృష్ణ,చల్లా నాగులు, తల్లాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడి పల్లి నారాయణ ,చల్లా నాగేంద్రబాబు గురవయ్య మేడి బసవయ్య మహారాజ్, శివన్ మహారాజ్ ,రక్షకభటులు తదితరులు పాల్గొన్నారు.



## ట్రినిటి హై స్కూల్లో కోటి దీపోత్సవం

చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి లో ఉన్న ట్రినిటీ హై స్కూల్ లో కార్తీక మాసం చివరి సోమవారం రోజున కోటి దీపోత్సవం కార్యక్రమం ఘనంగా చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రినిటీ హై స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల హాజరై కోటి దీపోత్సవం పూజా నిర్వహించి అనంతరం విద్యార్థుల చేత దీపం వెలిగించారు ప్రిన్సిపాల్ మంజుల మాట్లాడుతూ కార్తీక మాసంలో సోమవారం రోజున జ్యోతి వెలిగించడం వలన మనసులో చెడు వదిలి మంచి ఉత్తేజం ఏర్పడుతుంది అని అన్నారు అలాగే విద్యార్థులచే జ్యోతులు వెలిగించడం వలన విద్యార్థుల మనోవికాసం ఉత్తేజమైందని అన్నారు ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ కృష్ణారావు మరియు ఉపాధ్యాయ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



## మల్లవరం గ్రామంలో శ్రీ హరిహరసుతఅయ్యప్ప స్వామి వారి కళ్యాణ మండపం నందు వైభవంగా ఇరుముడి కార్యక్రమం..

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు తల్లాడ మండలం మల్లవరం గ్రామంలో శ్రీ హరిహర సుత అయ్యప్ప స్వామి వారి కళ్యాణ మండపం నందు ఈరోజు అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం మరియు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని అయ్యప్ప స్వాముల పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కంపూడి కిషోర్, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ కుమార్, చింటూ, నాగులుమీరు, బద్రి తదితరులు పాల్గొనడం జరిగింది.



## లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ ఆధ్వర్యంలో ఉచిత బిపి,షుగర్, పరీక్షలు

తిరందాస్ జగన్నాథ్ లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవా అధ్యక్షులుచౌటుప్పల్(ప్రజా గొంతుక న్యూస్) సోమవారం రోజున చౌటుప్పల్ మండలము చిన్న కొండూరు గ్రామంలో లయన్స్ క్లబ్ చౌటుప్పల్ సేవా ఆధ్వర్యంలో ఉచిత బిపి ,షుగర్,పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ అధ్యక్షులు తిరందాస్ జగన్నాథ్ మాట్లాడుతూ సమతుల్యం లేని ఆహారం తీసుకోవడం వల్ల పని ఒత్తిడి రిత్య ప్రజలు ఆర్థిక ఇబ్బందుల వల్ల ఆరోగ్యాన్ని పట్టించుకోక చాలామంది పేదలు అనారోగ్యాలకు గురవుతున్నారు కావున లైన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవ ఆధ్వర్యంలో చౌటుప్పల్ లో ఉచితంగా బిపి, షుగర్, పరీక్షలు నిర్వహిస్తూ ప్రజలందరినీ ఆరోగ్య సమస్యల నుండి బయటపడడానికి సూచనలు సలహాలు ఇస్తున్నామని అన్నారు. అదేవిధంగా చౌటుప్పల్ మున్సిపాలిటీలోని వలిగొండ రోడ్డులో ఉచిత కంటి ఆసుపత్రి ద్వారా ప్రతి ఆదివారం ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ జిల్లా కమిటీ సభ్యులు గోశిక కరుణాకర్, క్లబ్బు కార్యదర్శి ఎం డి అతహర్ పాషా, ఉప్పు ఆంజనేయులు ,బక్క శ్రీనాథ్ చింతల సుదర్శన్ ,చెరుకు రమేష్, చెరుకు అడువయ్య, చెరుకు లక్ష్మమ్మ, నరసింహ, తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుని జన్మదిన వేడుకలు.



ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్/ రిపోర్టర్ నూక రాందాసు సుల్తానాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యువ నాయకులు చిలుక సతీష్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, చిలుక సతీష్ ఆత్మీయుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.సుల్తానాబాద్ ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు , అనంతరం మానసిక వికలాంగుల కేంద్రంలో పిల్లలకు పండ్లు పంపిణీ చేసి అనంతరం కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నారాయణపూర్ మాజీ ఎంపీటీసీ మండల రమేష్ మాట్లాడుతూ, విద్యార్థి దశ నుండే సమస్యలపై పోరాటం తత్వం చిలుక సతీష్ గారిదని, సుల్తానాబాద్ మండలంలో ఎవ్వరికీ ఏ ఆపద వచ్చిన నేనున్నానంటూ ముందుంటే మానవతావాది అని ఇట్లాంటి ఉన్నత లక్షణాలు కలిగిన సతీష్ కు కాంగ్రెస్ పార్టీ,విజ్ఞన్న రానున్న కాలంలో తగిన గుర్తింపు ఇవ్వాలని, భగవంతుడు వారికి మంచి ఆరోగ్యాన్ని, మరింత సేవ చేసే ధైర్యాన్ని అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఒర్రె అజయ్, కోదాటి కిరణ్, తొగర్రాయి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గడ్డం అనిల్, చిలుక మల్లేష్, చిలుక శ్రీనివాస్, వినయ్, కల్లెపెల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.




## ఇందిరమ్మ ఇల్లు పట్టాలు పంపిణీ చేసిన

–ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి– 9 మంది లబ్ధిదారులకు( సద్దలోనిపల్లి గ్రామ లబ్ధిదా రులకు)– జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి నవంబర్ 17 ( ప్రజా గొంతుక ) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మె ల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడు తూ పేద ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తీసుకున్న నిర్ణయం చాలా మంచి నిర్ణయం అన్నారు. మరియు ఇల్లు లేని నిరు పేదలకు ఇందిరమ్మ ఇల్లు వసతి కల్పిస్తున్నారని ఆయన అన్నారు. అలాగే ప్రతి పేద లబ్ధిదారులకు ఐదు లక్షల రూపాయలు విడతల వారీగా లబ్ధిదా రులకు నేరుగా.. వారి బ్యాంకు ఖాతాలో వేస్తున్నారని ఆయన తెలియ జేశారు. నేడు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు సద్దలోని పల్లి గ్రామ లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదు గా ఈ పట్టాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్దకల్ మండల్ ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి,తుమ్ కృష్ణారెడ్డి, సద్దలోని పల్లి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ యం.రామకృష్ణ, మాజీ ఉపసర్పంచ్ రామ్ గోపాల్, బి.కె రామ కృష్ణ, గంటిల రామ్ గోపాల్, బంట్రో తు రామకృష్ణ, గంటిల జయరా ములు తదితరులు పాల్గొన్నారు.



## చనిపోయిన కార్మిక కుటుంబానికి నష్టపరిహారం అందజేత

–కార్మిక నాయకులు రవికుత్బుల్లాపూర్ నవంబర్ 17 ( ప్రజా గొంతుక )పటాన్ చెరువు నియోజక వర్గం లోని సుల్తాన్ పూర్ ఇండస్టీ ఐటీ పార్క్ ఏరియాలో "ఎం గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్" కంపెనీ లో గత నాలుగు నెలల నుండి వెంకటేష్ అనే కార్మికుడు గత కొన్ని నెలల నుంచి కంపెనీ లో పనిచేసేవారు కంపెనీ పని చేస్తున్న టైంలో జాగ్రత్తలు సేఫ్టీ అలాంటివి ఏమి పట్టించుకోకుండా జెసిబి ట్యాంకు నందు డీజిల్ పోయడానికి జెసిబి బొక్కన లో ఎక్కించారు. దాంతో అకస్మాత్తుగా జెసిబి బొక్కన పై నుండి కింద పడిపోయి మెదడుకు తీవ్ర గాయం అవ్వడంతో అక్కడున్న కార్మికుల యజమాన్యం వెంటనే దగ్గర్లో ఉన్న ఒక ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు. ఇంకా మెరుగైన వైద్యం కోసం బేగంపేట్ లో ఉన్న వెల్నెస్ హాస్పిటల్ కి తీసుకెళ్లారు. వెంకటేష్ భార్య స్రవంతి అతను తొందరగా కోలుకొని ఆరోగ్యంగా ఉండాలని స్రవంతి ఎక్కడెక్కడ ఆస్పత్రికి తీసుకెళ్ళింది అయినా ఫలితం లేదు అతను మల్లారెడ్డి హాస్పిటల్ నుంచి ఇంటికి వెళ్ళాక ఒక మూడు రోజుల్లో ఇంటిదగ్గర చనిపోవడం జరిగింది.కార్మికుడి భార్య స్రవంతికి పలుమార్లు కంపెనీ యాజమాన్యం నీ ఎన్నిసార్లు అడిగినా స్రవంతి కుటుంబం పట్ల నిర్లక్ష్యం వహిస్తూ తనను ఏదో రకంగా కంపెనీ యజమాన్యం పట్టించుకోవడం లేదు అని తెలుసుకొని అడిగి విసుగు చెందిన స్రవంతి కుటుంబ సభ్యులు కి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే కార్మికులకు న్యాయం చేస్తారని తోటి కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని బిఆర్టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించాడు.స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన "ఎం గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్" కంపెనీ వద్దకు బయలుదేరి యజమాన్యంతో పలుమార్లు చర్చించి చనిపోయిన కార్మికుని కుటుంబానికి రావలసిన నష్టపరిహారం హాస్పటల్ ఖర్చులు మూడు లక్షల రూపాయలు, అలాగే చనిపోయిన కుటుంబ సభ్యుల భార్యా పిల్లలకి (6,50,000) రూపాయలు, మొత్తం కలిపి (9,50,000) రూపాయలు, చనిపోయిన కార్మికుని కుటుంబానికి చెక్కు రూపంలో అందజేశారు.కార్మికుని కుటుంబ సభ్యులు మాట్లాడుతూ... మా కుటుంబానికి న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, పాల్గొన్నారు.

## "యూరో కిడ్స్" ప్లే స్కూల్ ప్రారంభించిన ఎమ్మెల్యే



కుత్బుల్లాపూర్ నవంబర్ 17 ( ప్రజా గొంతుక ) దుండిగల్ మున్సిపాలిటీ పరిధి గండి మైసమ్మ చౌరస్తాలో కుకుడ ఆంజనేయులు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "యూరో కిడ్స్" ప్లే స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి లు ముఖ్య అతిథిగా హాజరై ప్లే స్కూల్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పిల్లలు ఇష్టంగా విద్యను అభ్యసించడంలో, విద్యాబోధనను ప్రారంభించడంలో ప్లే స్కూల్స్ ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.అనంతరం ఫిలాసఫీలో డాక్టరేట్ పొందిన యురో కిడ్స్ చైర్మన్ కుకుడా ఆంజనేయులు ను ఎమ్మెల్యేలు సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ,సాయి యాదవ్,మహేందర్ యాదవ్,విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు కోల్తూరి మల్లేష్, ట్రస్ట్ సభ్యులు రామేశ్వర్ రెడ్డి, వెంకటేష్, ఆంజనేయులు, ప్రవీణ్ రెడ్డి, వినోద్ జాదవ్ తదితరులు పాల్గొన్నారు.




## కరాటేఛాంపియన్ షిప్ టోర్నమెంట్లోవిజయబేరి మోగించిన శ్రీ శ్లోక స్కూల్ విద్యారులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ షేక్ షాకీర్: హాలియా: నవంబర్:17 16-11-2025.ఆదివారం నకిరేకల్ లో జరిగిన. ఇంటర్ స్టేట్ షోటో ఖాన్ కరాటే ఛాంపియన్ షిప్ టోర్నమెంట్. లో విజయ బేరి మోగించిన నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీ శ్రీ శ్లోక స్కూల్ విద్యారులు. 8.స్వర్ణ పథకాలు. 10.వెండి పథకాలు. 3.కమస్య పథకాలు. సాధించారు. దీనికి ముఖ్య అతిధులుగా. ఏ పి.టి ఎస్ .స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్. చీఫ్.రాపోలు శుదర్శన్ మాస్టర్, నకిరేకల్ ఎమ్మెల్యే. వేముల అనిత, టోర్నమెంట్ ఆర్గనైజర్ అంతటి సోములు మాస్టర్,స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్. హాజరైనారు.వీరికి శిక్షణ ఇచ్చిన కరాటే మాస్టర్.కే. సైదులు.బ్లాక్ బెల్ట్. సెకండ్ డాన్.స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్. జాయింట్ సెకరేట్రీ.కరాటే అనేది ఈ రోజుల్లో ఎంతో ముఖ్యం ఒకరి మీద ఆధార పడకుండా మనకి మనము రక్షించుకునే రక్షణ కవచం లాంటిది. అని అయన తెలిపారు.

## సంక్షేమ గురుకులంలో ఘనంగా స్వయం పాలన దినోత్సవం

ఉత్తములకు బహుమతుల ప్రధానం.అభినందించిన ప్రిన్సిపాల్ డాక్టర్ టి.రాములు.ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండలం కృష్ణాపురంలో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఆనందోత్సాహాలతో జరిగినది. ఈ సందర్భంగా గురుకులంలో 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్ విద్యార్థులు వివిధ రకాల ఉపాధ్యాయ హెూదాల్లో తమ మిత్రులకు పాఠాలు బోధించారు. అదేవిధంగా ఉదయం నుండి రాత్రి స్టడీ అవర్స్ వరకు సెక్రెటరీ, జోనల్ ఆఫీసర్,ప్రిన్సిపాల్ తదితర పోస్టుల్లో అన్నీ తామే అయి కళాశాలను నడిపించి వాహ్వా అనిపించారు.సాయంత్రం జరిగిన ప్రత్యేక సమావేశంలో విద్యార్థులు త అనుభవాలను మిత్రులతో పంచుకున్నారు. అనంతరం కళాశాల ప్రధానోపాధ్యాయులు డా. టీ. రాములు ఉత్తతమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి బహుమతులు అందజేశారు. అదేవిధంగా అన్ని హెూదాల్లో ఉత్తమంగా అభినయించిన విద్యార్థులను అభినందిస్తూ బహుమతులను బహుకరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఐనాల సైదులు, అధ్యాపక ఉపాధ్యాయులు సత్యం రామయ్య,సుధాకర్ రామా చారి,అంజయ్య బొక్క నాగేశ్వరరావు శ్యామ్ సన్ ఆర్. సతీష్ ఎస్ కె మౌలాలి,శరత్,రాధిక, కోట నాగలక్ష్మి సంజీవరావు,సలీమ్ మహేష్,రామకృష నాగే%శీ%ద్రం తదితరులు పాల్గొన్నారు.




## సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు కార్యక్రమం.

ప్రజా గొంతుక న్యూస్ /ఎలిగేడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎలిగేడు ఆవరణలో పిఎసిఎస్ ఎలిగేడు, దూళికట్ట వారి ఆధ్వర్యంలో 72వ అఖిల భారత సహకార వారోత్సవాలను పురస్కరించుకొని "సహకార సంస్థల ద్వారా ఆత్మనిర్భర్ భారత్" "ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ ఎలిగేడు చైర్మన్ గోపు విజయభాస్కర్ రెడ్డి పిఎసిఎస్ దూళికట్ట చైర్మన్ పుల్లూరి వేణుగోపాలరావు ,డి ఏ ఓ పెద్దపల్లి బత్తిన శ్రీనివాస్ , డిసిఓ పెద్దపల్లి సి శ్రీమాల , ఏడిఏ పెద్దపల్లి ఎం శ్రీనాథ్, హార్టికల్చర్ సైంటిస్ట్ భాస్కర రావు , ఎమ్మార్వో ఎలిగేడు బుక్కా యాకయ్యా, ఎంపీడీవో ఎలిగేడు భాస్కర రావు , ఏవో ఎలిగాడు ఉమాపతి , హెచ్ ఓ ఎలిగాడు మహేష్ , అసిస్టెంట్ రిజిస్టర్ అనిల్ కుమార్ , మానిటరింగ్ ఆఫీసర్ ఎన్ స్రవంతి , సంఘ డైరెక్టర్లు, రైతులు , ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు



## పత్తి రైతులను మోసం చేస్తున్న రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు

-బి ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకులు మరియు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య-గద్వాల జిల్లాలో ఇంకా రెండు సీసీఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి జిన్నింగ్ మిల్లుకు రైతులు తీసుక వచ్చిన పత్తిని కొనక పోవడం వల్ల శ్రీ బాలాజీ కాటన్ మిల్ల దగ్గర రైతులు చేస్తున్న ధర్నాకు సంఘీభావం తెలిపినబీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్యవారం రోజులు కిందట టోకెన్లు ఇచ్చిన ఈరోజు డేట్ కు పత్తి రైతులందరూ శ్రీ బాలాజీ కాటన్ మిల్లుకు తీసుకువస్తే ఈరోజు మేము కొనుగోలు చేయడం లేదని చెప్పడం వల్ల రైతులకు చాలా తీవ్రమైన ఇబ్బంది కలిగింది.అక్కడినుండి నేరుగా కలెక్టరేట్ కి వెళ్లి కలెక్టర్ గారికి విన్నవించ డం జరిగింది.సీసీఐ అధికారులు రైతుల దగ్గర డబ్బులు తీసుకొని పత్తి కొనుగోల దందా కొనసాగింపుఈ సందర్భంగా బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూ..రైతులకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఇక్కడికి వచ్చిన తర్వాత ఈ రోజు మేము కొనడం లేదని చెప్పడం వల్ల రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు.



## అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

వలిగొండ ,నవంబర్ 17 ప్రజా గొంతుక ప్రతినిధి.వలిగొండ మండలం సుంకిశాల గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి 28వ బ్రహ్మోత్సవాలు సందర్భంగా డాక్టర్ పైళ్ళ మల్లారెడ్డి సాధన యూఎస్ఏ ఆధ్వర్యంలో,సోమవారం మధ్యాహ్నం 12 గంటలకుశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా యాదాద్రిప్రధాన అర్చకులు నరసింహ చార్యులు అర్చకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి ఆశీర్వాదాలు పొందారు, పైళ్ల మల్లారెడ్డి కుటుంబ సభ్యులు మరియు అన్నప్రసాద కార్యక్రమం పైళ్ళసంజీవరెడ్డి,మనోరమ్మ, కుటుంబ సభ్యులు నిర్వహించారు,ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర స్వామి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు అర్చకులు గ్రామ ప్రజలు మహిళలు మండల ప్రజలు తదితరులు



## అంగరంగ వైభవంగా శ్రీ శివ పార్వతుల కళ్యాణం

వలిగొండ ,నవంబర్ 17 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండలం సంగె%శీ% గ్రామంలో శ్రీభీమ లింగేశ్వర శివపార్వతుల కళ్యాణం సందర్భంగా శ్రీ భీమ లింగేశ్వర దేవాలయం కమిటీ



ఆధ్వర్యంలో,సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు శ్రీ శివ పార్వతి కళ్యాణం అంగరంగ వైభవంగా అర్చకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో నోముల జంగారెడ్డి మాజీ సర్పంచులు రాంరెడ్డి కాసుల కృష్ణ వరికుప్పల మల్లేశం తానేష్ తదితరులు పాల్గొన్నారు

## నవశకం ఆధ్వర్యంలో రెండు వృద్ధాశ్రమాలకు దుప్పట్ల పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర పట్టణంలో నవశకం ఆధ్వర్యంలో ఆదరణ ఫౌండేషన్ మరియు ఆర్కే ఫౌండేషన్ వృద్ధ ఆశ్రమాల్లో ఉన్న వృద్ధులకు ప్రస్తుత చలి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ఆ ఆశ్రమాలలో ఉంటున్న వృద్ధులకు ఏదో చేయాలనే ఆలోచనతో నవశకం ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నవశకం వ్యవస్థాపక అధ్యక్షులు మేకల రమేష్ మధిర నవశకం ఇన్చార్జ్ మోదుగు





కిరణ్ వారి సతీమణి మోదుగు స్పందన కొమ్ము శ్రీను(టీచర్) కోట జయరాజు(టీచర్) పోలే సుధాకర్ వేము రాములు గుండ్ల రత్నబాబు వేల్పుల పవన్ మాగి ముఖేష్ ఇరుగు పుల్లారావు అమ్మ శ్యామ్ మరియు ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ దోర్నాల రామకృష్ణ ఆదరణ సేవ ఫౌండేషన్ చైర్మన్ నిస్సిహరిణి ఆశ్రమాలలో ఉన్న వృద్ధులు ఆశ్రమాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## వెంకటేశ్వర స్వామి ఆలయ భూములను కాపాడండి

కుత్బుల్లాపూర్ నవంబర్ 17 ( ప్రజా గొంతుక ) జగద్గిరిగుట్ట సర్వే నెంబర్ 348/1 లో వెలిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి చెందిన భూముల్లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని , కొంత మంది వ్యక్తులు ప్రభుత్వ భూములు తమకు కేటాయించారని చెప్పి ప్రజలను మోసం చేసుకుంటూ అమ్ముకుంటున్నారని కావున ఆలయ భూములను కాపాడి ప్రజల సౌకర్యార్థం ఉపయోగించాలని నేడు మండల రెవెన్యూ అధికారి అశోక్ కి వినతిపత్రం ఇచ్చిన సీపీఐ పార్టీ సభ్యులు అదే విధంగా గతంలో హైడ్రా కూల్చిన పలు ప్రభుత్వ భూముల్లో మళ్ళీ నిర్మాణాలు మొదలైనాయని కావున అట్టి వారి పై కూడా చర్యలు తీసుకొని ప్రభుత్వ భూములను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, మండల కార్యదర్శి స్వామి, సీనియర్ నాయకులు ఏసురత్నం,ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్, సీపీఐ మండల నాయకులు సధనంద్, సాయిలు,కుమార్, రవి,మధు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయస్థానం పక్కనే మద్యం షాపు? ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండల కేంద్రంలోని న్యాయస్థానం, తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల, మండల ఐకేపీ కార్యాలయం, విద్యా వనరుల కేంద్రం వంటి ముఖ్యమైన ప్రభుత్వ కార్యాలయాలకు అతి సమీపంలో ఉండడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న మద్యం షాపును వెంటనే అక్కడినుంచి తరలించాలని కోరుతూ, సోమవారం అడిషనల్ కలెక్టర్ దాసరి వేణు, ఎక్సైజ్ సీఐ గురునాథ్ రాథోడ్‌కు వినతిపత్రం అందజేశారు. ఓదెల మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు మంద కొమురయ్య ఈ





సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ,, ఇటీవల నూతనంగా ఏర్పాటైన న్యాయస్థానం దగ్గర్లోనే ఉన్న ఈ మద్యం షాపు వల్ల ప్రజలు, ఉద్యోగులు, ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే గ్రామీణులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వాఖ్యానించారు. సాయంత్రం వేళల్లో రహదారిపై అధిక రద్దీ ఉండడంతో వాహనదారులు, పౌరులు కార్యాలయాలకు వెళ్లడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తుచేశారు.కస్తూర్బా పాఠశాల, మోడల్ స్కూల్ తదితర విద్యాసంస్థల విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రతిరోజూ ఈ దుకాణం వల్ల అసౌకర్యానికి గురవుతున్నారన్నారు. మద్యం సేవించిన కొంతమంది వ్యక్తులు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి అధికారులతో వాగ్వాదాలు చేయడం తరచుగా జరుగుతోందని, ఇది ప్రజల భద్రతకే కాదు, కార్యాలయాల ప్రతిష్ఠకూ ముప్పుగా మారిందని తెలిపారు.న్యాయస్థానం సమీపంలో మద్యం షాపు ఉండడం అత్యంత అనుచితమని, చట్టపరంగా కూడా ఇది సరైన పద్ధతి కాదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే చర్యలు తీసుకొని మద్యం దుకాణాన్ని జనావాసాల నుండి దూరంగా, ప్రజలకు అసౌకర్యం కలగని ప్రాంతానికి మార్చించాలని కోరారు. అధికారులు దీనిపై చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సంఘం కార్యదర్శి సురేష్ బాబు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం 18 నవంబర్ 2025

## సంగెం లో హెల్త్ క్యాంప్ నిర్వహించిన డాక్టర్ జ్యోతి



వలిగొండ నవంబర్ 17 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండల పరిధిలోని సంగె%శీ% గ్రామంలో సోమవారం శ్రీ శివపార్వతుల కళ్యాణం సందర్భంగా ప్రజలకు అందుబాటులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా డాక్టర్ జ్యోతి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు

## లబ్ధిదారునికి ముఖ్యమంత్రి సహాయనిది అందజేత.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,నవంబర్ 17: మెదక్ జిల్లా.నర్సాపూర్ శాసనసభ్యురాలు శ్రీమతి వాకిటి సునీతా లక్ష్మారెడ్డి హైదరాబాద్ లోని వారి నివాసంలో శివంపేట మండలం ఉసిరికపల్లి గ్రామానికి చెందిన సిలువేరి సాయికిరణ్ కి మంజూరి అయిన సీఎంఆర్ రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండల మాజీ వైస్ ఏంపిపి సిలువేరి ఆంజనేయులు, మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు యం డి లాయక్, బిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిలువేరి వీరేశం, పోతారం హరీష్ పాల్గొన్నారు.

## సాగర కుల సంఘం జిల్లా నూతన అధ్యక్షుడు తిమ్మప్ప ఎన్నిక



ఘనంగా సన్మానం జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి నవంబర్ 17 (ప్రజా గొంతుక):జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండల కేంద్రం శాంతినగర్ పట్టణంలో సాగర కుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన శాంతినగర్ తిమ్మప్ప గారిని మిఠాయిలు పంచి శాలువాతో సన్మానించిన వడ్డేపల్లి మండల బిజెపి అధ్యక్షుడు బోయ నాగరాజు మరియు జక్కిరెడ్డిపల్లి బూత్ అధ్యక్షులు ఉప్పరి రాఘవేంద్ర,మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు అయ్యరాజు గ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి.. అదనపు కలెక్టర్ డి.వేణు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.రామగిరి మండలం బేగంపేట గ్రామానికి చెందిన కొట్టే నిర్మల గ్రామ శివారు సర్వే నెంబర్ 568-ఏ , బి లో ఉన్న మూడు ఎకరాల 4 గుంటల భూమి 1993 లో కొనుగోలు చేసి, 2017-18 సంవత్సరానికి సాధా బైనామా కింద పట్టా చేసుకున్నామని, తమకు రైతు బంధు, పీఎం కిసాన్ సమాన్ నిధి అమలు అవుతుందని, అసలు పట్టాదారు తమ భూమిపై కేసు వేశారని మోఖా పరిశీలించి సర్టిఫికెట్ జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ విచారించి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.పెద్దపల్లి మండలం బొంపల్లి గ్రామానికి చెందిన శెట్టి నరసయ్య అప్పన్నపేట రెవెన్యూ శివారు సర్వే నెంబర్ 209 లో ఉన్న భూమి తన మనుమరాళ్ళు శెట్టి ప్రవళిక, శెట్టి సుస్మిత కు గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేశానని, తమ వృద్ధాప్యంలో ఎటువంటి సహాయం చేయడం లేదని, వృద్ధుల పోషణ సంక్షేమ చట్టం ప్రకారం చట్టరీత్య చర్యలు తీసుకొని తన పట్టా భూమి తిరిగి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఆర్డిఓ పెద్దపల్లి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి పట్టణం చందపల్లి కు చెందిన అనూష ఇంటర్మీడియట్ పూర్తి చేశానని చందపల్లిలోని అంగన్వాడీ టీచర్ పోస్టు ఖాళీగా ఉన్నందున అది తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా సంక్షేమ అధికారిక రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి మండలం గుర్రంపల్లి గ్రామానికి చెందిన సంధ్య తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిందని, బేస్మెంట్ వరకు పనులు పూర్తి చేశామని, బిల్లులు పడటం లేదని, ఇంటి నిర్మాణానికి సంబంధించిన బిల్లును త్వరితగతిన విడుదల చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కల్వర్టు ధ్వంసం చర్యలకు డిమాండ్.



(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మర్రిగూడ మండలం బస్సు డిపో నుంచి వట్టిపల్లి చౌరస్తాకు వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న కల్వర్టును గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు . శాలివాహన కళాశాల సమీపంలో ఈ ఘటన జరిగింది. కల్వర్టును కూల్చి, వర్షం నీరు పోకుండా దారి ఏర్పాటు చేయడానికి అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మర్రిగూడ మండలస్థానిక ప్రజలు కోరుతున్నారు.

## కీ. శే ఇస్నేపల్లి అప్పయ్య గారికి నివాళులు అర్పించిన సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర



ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు తల్లాడ మండలం గొల్లగూడెం గ్రామం లో ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించిన ఇస్నేపల్లి అప్పయ్య దశ దిన కర్మ కు హాజరైన నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ అండగా ఉంటమన్న మాజీ %మీూా% సండ్ర వెంకట వీరయ్య గారు. ఈ కార్యక్రమం లో తల్లాడ మండల %దీ=ూ% పార్టీ అధ్యక్షులు వీర మోహన్ రెడ్డి గారు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు వెంకట్ లాల్ గారు, సత్తుపల్లి నియోజక వర్గ %దీజ% సెల్ మాజీ అధ్యక్షులు కోడూరు వీర కృష్ణ గారు %వీ=ూా% జాతీయ ఉపాధ్యక్షులు ఇస్నేపల్లి అశోక్ మాదిగ గారులి,అంబెడ్కర్ యూత్ అధ్యక్షులు ఇస్నేపల్లి లక్ష్మణ్ గారుఇస్నేపల్లి వీరయ్య, గ్రామ పెద్దలు గొల్లమందల సింహాద్రి ఇస్నేపల్లి వెంకటేశ్వర్లు నాగేశ్వరావులి లికుటుంబ రావుఅనిల్లిరవికుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొన్నారు.

## బయ్యారపు నరసింహారావుకు ఘన నివాళులు ...



కార్యక్రమంలో పాల్గొన్న తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు ...ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు ఖమ్మం జిల్లా తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన బయ్యారపు నరసింహారావు (40) ఇటీవల హార్ట్ స్ట్రోక్ తో మరణించారు. సోమవారం ఆయన దశదిన కార్యక్రమం అన్నారుగూడెం గ్రామంలో వారి స్వగృహంలో జరిగింది. ఈ కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాప సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మారెళ్ళ దేవేందర్,ఆ పార్టీ యువజన నాయకులు పేరసాని నరసింహారావు, బిఆర్ఎస్ పార్టీ సానుభూతిపరులు బయ్యారపు శ్రీనివాసరావు, నాయకులు తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు తదితరులు కార్యక్రమంలో ఉన్నారు.





## హుస్సేన్ ను పరామర్శించిన జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత..

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు తెలంగాణ జాగృతి యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి షేక్. హుస్సేన్ ను తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పరామర్శించారు. సోమవారం ఖమ్మంజిల్లా తల్లాడ మండలంలోని కుర్నవల్లి గ్రామంలో స్వగృహంలో ఆయనను పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో హుస్సేన్ కాలుకు గాయమైన విషయం విధితమే. ఈ విషయం తెలుసుకున్న ఆమె ఆయనను పరామర్శించి ఆరోగ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను ఆమె పేరుపేరునా పలకరించారు. అక్కడకు వచ్చిన మహిళలతో కొద్దిసేపు ముచ్చటించి ఏం చేస్తారని అడిగి తెలుసుకున్నారు. హుస్సేన్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట తెలంగాణ ఉద్యమ నాయకులు తొండపు రవికుమార్, వినయ్ కుమార్, సురేష్ బాబు, రవి, జంపాలా కృష్ణ, సైదులు, రఫీ, జానీపాషా తదితరులు పాల్గొన్నారు.

## చేనేత పద్మ సమైక్య తెలంగాణ రాష్ట్రం ఆదేశాల గ్రేటర్



ప్రజా గొంతుక నవంబర్ 17 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ చేనేత పద్మ సమైక్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీకొండ రామ్మోహన్ ఆదేశాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర చేనేత పద్మ సమైక్య రాష్ట్ర కన్వీనర్ తిరందాసు వేణుగోపాల్ రావు ఆదేశానుసారం గ్రేటర్ (హైదరాబాద్ )అధ్యక్షులుగా శ్రీ శ్రీబండ గోపాల్ %ం%/0దేవేందర్ నీ నియమించడం జరిగినది. ఇట్టినియామకం వెంటనే అమలులోకి వస్తుంది. కాబట్టి మీరు చేనేత సమస్యల మీద మరియు పద్మశాలి సమస్యల మీద పోరాడుతారని ఆశిస్తూ న్న ము. చేనేత పద్మ సమైక్య రాష్ట్ర కమిటీ తరపున మీకు హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నాము. తిరందాసు వేణుగోపాల్ రావు. చేనేత పద్మ సమైక్య. రాష్ట్ర కన్వీనర్

## జై హనుమాన్ ఎలక్ట్రికల్ షాపును ప్రారంభించిన గాలి రవికుమార్ గౌడ్.



ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడు గుర్రంపోడు మండలం కోయిగూర వాని బావి గ్రామానికి చెందిన పులకరం కృష్ణ నల్లగొండ జిల్లా కేంద్రంలోని మిర్యాలగూడ రోడ్డు నందు ప్రకాశం బజారుకు ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన జై హనుమాన్ ఎలక్ట్రికల్ షాపును సోమవారం గుర్రంపోడు మండల మాజీ జెడ్పీటీసీ గాలి రవికుమార్ గౌడ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత స్వయం శక్తితో వ్యాపార రంగంలో రాణించి జీవితంలో స్థిరపడాలని అన్నారు.జై హనుమాన్ ఎలక్ట్రికల్స్ ప్రోప్రైటర్ పులకరం కృష్ణ మాట్లాడుతూ.. తమ వద్ద అన్ని రకముల ఎలక్ట్రికల్ సామానులు,టీవీలు,రిఫ్రిజిరేటర్లు,వాషింగ్ మేషిన్లు,ఎయిర్ కూలర్లు సరసమైన ధరలకు లభిస్తాయని, గుర్రంపోడు మండల పరిసర ప్రాంత ప్రజలు జై హనుమాన్ ఎలక్ట్రికల్ షాపును సందర్శించి తమ వ్యాపార అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు ఆవుల వెంకన్న యాదవ్,అయితగోని శంకర్ గౌడ్, గుండెబోయిన కిరణ్ కుమార్ యాదవ్,నల్లగొండ నేషనల్ ఎయిర్ కూలర్స్ అధినేత ఎం.డీ షరీఫ్,పులకరం కృష్ణ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 25 లోపు చేప పిల్లల సరఫరాకు ఆసక్తి గలవారు దరఖాస్తు సమర్పించాలి...

– జిల్లా మత్స్యశాఖ అధికారి పి నరేష్ కుమార్ నాయుడు ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం నవంబర్ 25 లోపు చేప పిల్లల సరఫరాకు ఆసక్తి గలవారు దరఖాస్తు సమర్పించాలని జిల్లా మత్స్యశాఖ అధికారి పి నరేష్ కుమార్ నాయుడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 సంవత్సరానికి చేప పిల్లల పంపిణీ కొరకు ఆసక్తి గల చేప పిల్లల సరఫరాదారులు పెద్దపల్లి జిల్లా టెండర్లలో పాల్గొనుటకు ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసుకోవాలని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో మత్స్యశాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరము లాగే ఈ సంవత్సరము అనగా 2025-26 సంవత్సరానికి చేపపిల్లల సరఫరా నిమిత్తము %వ%-ప్రొక్యుర్మేంట్ ప్లాట్ ఫాం, తెలంగాణ ద్వారా బిడ్లు ఆహ్వానించడం జరిగిందని అన్నారు.నవంబర్ 18 నుండి బీడ్ డాక్యుమెంట్లను డౌన్లోడ్ చేసుకోవచ్చుని, నవంబర్ 19న ప్రీ బీడకు సంబందించిన మీటింగ్ అదనపు కలెక్టర్, స్థానిక సంస్థలు పెద్దపల్లి చాంబర్ లో జరుగుతుందని, నవంబర్ 21 ఉదయం 10:30 గంటల నుంచి నవంబర్ 25 మధ్యాహ్నం మూడు గంటల వరకు బిడ్ దాఖలు చేయవచ్చని ఆ ప్రకటనలో తెలిపారు.



## తెలంగాణరాష్ట్రప్రభుత్వం ఉచిత చేపలుపిల్లల విడుదల

ప్రజా గొంతుక నవంబర్ 17 డివిజన్ రిపోర్టర్ సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఉచిత చేపపిల్లల విడుదల కార్యక్రమంలో భాగంగా నేడు నల్లగొండ జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో చింతపల్లి మండల కేంద్రంలోని పెద్ద చెరువులో 0.94 లక్షల చేపపిల్లలను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి దేవరకొండ శాసన సభ్యులు శ్రీ నేనావత్ బాలునాయక్ ముఖ్య అతిథిగా హాజరై, సంబంధిత అధికారులతో కలిసి చేపపిల్లలను చెరువులో విడుదల చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉచిత చేపపిల్లల పంపిణీ కార్యక్రమం గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ఒక అభ్యున్నతి కార్యక్రమం అని తెలిపారు. మత్స్యకార కుటుంబాల ఆదాయాన్ని పెంచడమే కాకుండా, స్థానిక చెరువుల జీవవైవిద్యాన్ని పెంపొందించడంలో ఈ చేపపిల్లల విడుదల కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. చింతపల్లి పెద్ద చెరువు చేపసంపద అభివృద్ధికి అనువైన వనరుగా మారడం చాలా సంతోషకరం అని అన్నారు. భవిష్యత్తులో కూడా మత్స్యకారులకు ప్రభుత్వం నుంచి అవసరమైన సహాయం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ అధికారులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# మర్రిగూడ మండలం రాజపేట

## తండాలో జిపి భవనానికి శంకుస్థాపన.



(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మర్రిగూడ మండలం రాజుపేట తండా గ్రామపంచాయతీలో రూ:లు 20 లక్షల ఎన్ఆర్ఈజి ఎస్ నిధులు మంజూరైన నూతన భవన నిర్మాణానికి సోమవారం నాడు రాజపేట తండలో జిపి భవనానికి శంకుస్థాపన చేశారు. ఎంపీడీవో మునయ్య ఎంఈఓ రవికుమార్ సెక్రటరీ మౌనిక కలిసి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్, మాస శేఖర్ ,వెంకట్ రెడ్డి, బిచ్చు నాయక్, రాములు, శివ తదితరులు పాల్గొన్నారు..

# దశదినకర్మకు హాజరై నివాళులు

## అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మున్సిపాలిటీ పరిధిలో ఒకటవ డివిజన్ దిడుగుపాడు గ్రామం కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు యన్నం కోటేశ్వరరావు తండ్రి వెంకట్ రావు దశదినకర్మకు హాజరై నివాళులు అర్పించిన మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు రంగస్థల కళాకారుల గౌరవాధ్యక్షులు పుతంబాక శ్రీకృష్ణ ప్రసాద్ మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ మదిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చి రామయ్య కిసాన్ సెల్ మండల అధ్యక్షులు దుంప వెంకటేశ్వర రెడ్డి తిరువీధుల రమేష్ ఆళ్ల కృష్ణ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# నవంబర్ 19న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం..

– జిల్లా సంక్షేమ అధికారి పి.వేణుగోపాల్ రావు ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం నవంబర్ 19న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ అధికారి పి. వేణుగోపాల్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్ ఆవరణంలోని సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలు నిర్వహింస్తున్నామని, పెద్దపల్లి జిల్లాలోని వయవృద్ధులందరూ సకాలంలో విచ్చేసి అంతర్జాతీయ వయవృద్ధుల దినోత్సవ వేడుకలలో భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని జిల్లా సంక్షేమ అధికారి పి.వేణుగోపాలరావు ఆ ప్రకటనలో తెలిపారు



# సీతారామ ప్రాజెక్ట్ మారెళ్ళ పాడు లిఫ్ట్ పనులను పరిశీలించిన

## పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/17 అశ్వాపురం మండలంలో సీతారామ ప్రాజెక్ట్ మారేళ్లపాడు లిఫ్ట్ పనులను పరిశీలించిన పినపాక శాసనసభ్యులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు అనంతరం సీతారామ ప్రాజెక్టు పంప్ హౌస్ నందు ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టు పేరిట రూ. 8,500 కోట్లు ఖర్చు చేసినప్పటికీ, ఒక్క ఎకరాకు సాగునీరు ఇవ్వలేదని విమర్శించారు. అశ్వాపురం వద్ద కొనసాగుతున్న కాల్వపనులు, ఇతర పనులను పాయం పరిశీలించారు. జిల్లాలోని రైతాంగానికి సాగునీరు, త్రాగునీరు ఇతర అవసరాలకు ఈ ప్రాజెక్ట్ ఉపయోగపడనుందని తెలిపారు. సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనులను వేగవంతం చేసి, వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పినపాక ఈ ఈ టి. వెంకటేశ్వరరావు , డి ఈ. కె. శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య, నెల్లిపాక సొసైటీ చైర్మన్ తుక్కని మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఉసా అనిల్, మాజీ సర్పంచ్ బట్ట సత్యనారాయణ, సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, భూరెడ్డి వెంకట్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గొల్లపల్లి నరేష్ కుమార్, వేముల విజయ్, కోలా శశికాంత్ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు పటిష్ట

# కార్యాచరణ సిద్ధం చేయాలి... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ధర్మారం మండలంలోని వివిధ ప్రాజెక్టుల కింద చేపట్టిన ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ధర్మారం మండలానికి సంబంధించి నీటిపారుదల పనులపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ధర్మారం మండలం బొమ్మారెడ్డి పల్లి గ్రామంలో నూతనంగా రెండు కాల్వలు నిర్మిస్తే మిగిలిన భూమికి సాగునీరు అందే అవకాశం ఉందని, దీనికి సంబంధించి సర్వే పూర్తి చేసి భూ సేకరణ ప్రతిపాదనలు, సిద్ధం చేయాలని అన్నారు. ధర్మారం మండలంలో నీటి పారుదల ప్రాజెక్టు సంబంధించి ఆయకట్టు సాగు నీరు అందించేందుకు వీలుగా అవసరమైన కాల్వల నిర్మాణానికి పెండింగ్ భూ సేకరణ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు



# మధ్యాహ్న భోజనం పరిశీలన

ప్రజాగొంతుక,చౌడాపూర్:విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంతో పాటు పరిసరాల పరిశుభ్రత,వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు తెలిపారు.సోమవారం రోజున మండల పరిధిలోని మరికల్ జిల్లా పరిషత్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి,ఉపాధ్యాయుల బోధన తీరు పై ఆరా తీశారు.పాఠశాల స్టాకు గదులు, పరిసరాలు,మరుగుదొడ్లు పరిశీలించారు.మెనూ ప్రకారంగా భోజనం వడ్డిస్తున్నారా,లేదా అనే అంశాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ సోమలింగం,మండల విద్యాధికారి రాంచందర్,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సర్వమంగళ, సిఆర్పి విజయ్ కుమార్,ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.



# తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ జిల్లా స్థాయి భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు.

ప్రజా గొంతుక న్యూస్/ పెద్దపల్లి/ రిపోర్టర్ నూక రాందాసు తిరుపతి దేవస్థానం %-% హిందూ ధర్మ ప్రచార పరిషత్ జిల్లా స్థాయి భగవద్గీత శ్లోక కంఠస్థ 2025పోటీలను గాయత్రీ విద్యానికేతన్ పాఠశాలలో ధర్మ ప్రచార పరిషత్ కు చెందిన రామ్ రెడ్డి కృష్ణ మూర్తి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి జిల్లాలోని పలు పాఠశాలల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని భగవద్గీత శ్లోకాల కంఠస్థం, హిందూ ధర్మం, సనాతన విలువలను అద్భుతంగా ప్రదర్శించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా:బూర్ల లక్ష్మీ నారాయణ, బి ఎం ఎస్ సీనియర్ నాయకులు ,అల్లెంకి వైకుంఠం %-% ధర్మ ప్రచార సమితి, అల్లెంకి శ్రీనివాస్ %-% రజిని దేవి గాయత్రీ విద్యా సంస్థల చైర్మన్ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో టి టి డి కార్యకర్తలు / నిర్వాహకులు కీలక పాత్ర పోషించారు. కుంబా అశోక్ కుమార్, మోగిలీ చంద్ర శేఖర్ రావు, పిట్టల స్వరూపరాణి, బూర్ల అంజలి, సబ్బు సతీష్ ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.ఈ పోటీలో విజేతలు:జూనియర్స్: 1వ స్థానం: కే. సోహల్య (గాయత్రీ విద్యానికేతన్ హై స్కూల్)2వ స్థానం: జీ. శ్రీనిక (గాయత్రీ విద్యానికేతన్ .



# సంగెం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

వలిగొండ నవంబర్ 17 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండలం సంగెం ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈరోజు ఎన్ని ధాన్యం కుప్పలు కొనుగోలు చేశారు ఇంకా తేమ శాతం వచ్చిన ధాన్యం కుప్పలు ఎన్ని ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు.ఎంత లేట్ అయినా అక్కడ ఉండి లైట్ ఏర్పాటు చేసుకొని తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశించారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించడానికి రోజు 4 లారీలు కేంద్రానికి వచ్చేలా చూడాలని సివిల్ సప్లయ్ అధికారులకు ఆదేశించారు. సరిపడ లారీలు పంపించకపోతే కాంట్రాక్టర్ పై క్రిమినల్ కేసులు పెట్టి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మిల్లర్లు ధాన్యం వచ్చిన వెంటనే హమాలీల ద్వారా లారీల నుండి అన్లోడ్ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దశరథ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పన్నాల రాజిరెడ్డి నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో

# పాల్గొన్న ఆకుల ఇంద్రసేనా రెడ్డి

చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్ ) చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామానికి చెందిన చౌటుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పన్నాల రాజిరెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొనీ శుభాకాంక్షలు తెలిపిన వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి.ఈ కార్యక్రమంలో శ్రీ ఆది మహావిష్ణు దేవాలయ ఛైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వరకాంతం జంగారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ దేవేందర్,మాజీ అధ్యక్షులు బక్క శ్రీనాథ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాచకొండ భార్గవ్, వీరమల్ల సత్తయ్య,,సురవి శ్రీనివాస్ ,పబ్బతి వెంకటేశం,దేవలమ్మ నాగవరం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బొమ్మ మైసయ్య,కొయ్యలగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ మాచర్ల సంతోష్ కుమార్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు ...



# జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సమీక్ష సమావేశం...

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి జిల్లా అధికారుల కార్యాలయ సముదాయంలోని మిని సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వి. వాణిశ్రీ అధ్యక్షతన వైద్య అధికారులతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,, ఈ నెల 15 నుంచి ప్రారంభమైన నవజాత శిశువుల వారోత్సవాలను విజయవంతం చేయాలని సూచించారు. గత రెండు నెలల్లో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య సంతృప్తికరంగా కొనసాగుతుండటం ఆనందకరమని, ఇదే వేగంతో ముందుకు తీసుకెళ్లాలని ఆదేశించారు.ఈ నెల 21 నుండి డిసెంబర్ 4 వరకు జరగనున్న వెసెక్టమీ పక్షం సందర్భంగా టార్గెట్ కపుల్స్‌కు అవగాహన కల్పించి శస్త్రచికిత్సలను ప్రోత్సహించాలన్నారు. ఎన్‌సీడీ కార్యక్రమంలో భాగంగా పొగాకు రహిత గ్రామాలు, పాఠశాలలు, కళాశాలలను గుర్తించి చర్యలు చేపట్టాలని తెలిపారు.ఓపి కి వచ్చే రోగుల్లో క్షయ అనుమానితులకు స్పూటం పరీక్షలు నిర్వహించడంతో పాటు ఎక్స్%-%రే వాహనం వచ్చినప్పుడు షెడ్యూల్ ప్రకారం పరీక్షలు చేయాలని ఆదేశించారు. జ్వరాల సర్వే, డ్రై డే%-%ఫ్రై డే కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని సూచించారు. చలి తీవ్రత దృష్ట్యా సీజనల్ వ్యాధులపై ప్రజల్లో అవగాహన పెంచాలని, పట్టణ మరియు పీహెచ్‌సీల్లో ఓపి కేసులను పెంచాలని, వైద్య సిబ్బంది సమయపాలన పాటించి ఫేస్ రికగ్నిషన్ అటెండెన్స్ తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. పనితీరు తక్కువగా ఉన్నవారు వెంటనే మెరుగుపరచుకోవాలని సూచిస్తూ అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి ప్రజారోగ్యాన్ని మెరుగుపరచాలని డాక్టర్ వాణిశ్రీ సూచించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం18నవంబర్2025



# ప్రకృతి వ్యవసాయం ముద్దు ఔషధాలు వద్దు


ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి రాజు జమ్మికుంట మండలంలోని పాపయ్యపల్లి గ్రామంలో జి ఎన్ ఎన్ ఎస్ కృషి విజ్ఞాన్ కేంద్రం ఆధ్వర్యంలో అజీమ్ ప్రేమ్ జీ వారి ఆర్థిక సహకారం తో నిర్వహిస్తున్న ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ లో భాగంగా ... ప్రకృతి వ్యవసాయ పద్ధతి లో సాగు చేసిన వరి పంట పై ఫీల్డ్ మేళా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సేద్య విభాగ శాస్త్రవేత్త విజయ్ గారు, ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కుమార్ గారు, %దీ=జ% ఇంచార్జ్ మురళీధర్ గారు పాల్గొని ప్రాజెక్ట్ అవశ్యకత, వివిధ పంటలలో పాటించాల్సిన ప్రకృతి వ్యవసాయ పద్ధతుల గూర్చి వివరిస్తూ, ఇదివరకు ప్రకృతి వ్యవసాయం చేసిన రైతుల అనుభవాలను మిగతా రైతులకు తెలియ చేయడం జరిగింది. అదేవిధంగా వడిజే రాజేశ్వర్ రావు గారు ప్రకృతి వ్యవసాయ పద్ధతి లో సాగు చేసిన వరి క్షేత్రంను సందర్శించడం జరిగింది ఇందులో భాగంగా పాపయ్యపల్లి రైతులు దండయ్య సంజీవరావు. లింగారావు. రవీందర్ మరియు 60 మంది రైతులు పాల్గొన్నారుఫీల్డ్ కోఆర్డినేటర్స్ ఎడ్ల రమేష్, అభిషేక్, శ్రీనివాస్, ఉదయ్, రమాదేవి, రాము, శ్రీనివాస్, పాల్గొనడం జరిగింది.



## నషా ముక్త్ భారత్ అభియాన్ వేడుకల పోస్టర్ ఆవిష్కరించినకలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష నషా ముక్త్ భారత్ అభియాన్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,మాదక ద్రవ్యాల వాడటం వల్ల కలిగే నష్టాలను, మాదక ద్రవ్యాల నుంచి కోలుకునే మార్గాలను విస్తృతంగా ప్రచారం చేసేందుకు భారత్ అభియాన్ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ ఇన్చార్జి కవిత, పుష్పలత , హౌసింగ్ పీడీ రాజేశ్వర్, డిసిహెచ్ఎస్ శ్రీధర్,సూపర్డెంట్ రాజయ్య, డి సి పి ఓ జితేందర్, ఫీల్ రెస్పాన్స్ ఆఫీసర్ స్వర్ణలత, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎలాంటి షరతులు లేకుండా సిసిఐ. కేంద్రాలలో గిట్టుబాటు ధరతో పత్తిని కొనుగోలు చేయాలి..



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 17రైతులకు 500 బోనస్ వారి ఖాతాల్లో జమా చెయ్యాలివరి కొనుగోలు కేంద్రాలను ముందస్తుగానే ఏర్పాటు చెయ్యాలిఅశ్వాపురం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోడి అమరేందర్ యాదవ్అశ్వాపురం:మండల కేంద్రంలో పత్తి సాగు చేసే రైతులు అధిక మొత్తంలో ఉన్నందున కౌలు చేసే రైతులు సొంతంగా చేసుకునే రైతులు పండించిన పత్తిని . వరి ని మద్దతు ధరతో కొనుగోలు కేంద్రాలలో తీసుకోవాలని,తుఫాన్ వల్ల పడిన వర్షాల కారణంగా పత్తి రైతులు చాలా ఇబ్బందులు ఏదూరుకున్నారు..పర్యావరణం వల్ల జరిగిన నష్టాన్ని పరిధిలో తీసుకోకుండా రైతుల పండించిన పత్తిని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని,అదేవిధంగా రైతులు విద్యా అవగాహన సంబంధిత ఆన్లైన్ యాప్ అవగాహన కూడా పరిగణంలోకి తీసుకోకుండా పత్తి ని సి సి.కొనుగోలు చెయ్యాలని అదేవిధంగా ముందస్తుగా వరి ధాన్యన్ని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దత్తు ధర తో కొనుగోలు చెయ్యాలని అధికారులను . ప్రభుత్వాన్ని కోరుతున్నాము...అరకొర రైతులకు కాకుండా పూర్తి స్థాయి లో రైతులకు 500 రూపాయలు బోనస్ వారి ఖాతాలల్లో జమా చెయ్యాలని రాష్ట్ర ప్రభుత్వం మరియు సంబంధిత శాఖ మంత్రి ప్రత్యేక చొరవ తీసుకోవాలని డిమాండ్ చేస్తూ.కొనుగోలు చెయ్యకుండా రైతులను ఇబ్బంది పెట్టాలని ఆలోచనతో అధికారులు సిసిఐ. వరి కేంద్రాలు చేస్తే ప్రధాన ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ తరుపున ఇబ్బందులకు గురవుతున్న రైతుల తో సంబంధిత కేంద్రాల వద్ద అగ్రికల్చర్ కార్యాలయాల వద్ద నిరసన . ధర్నా కార్యక్రమలు చేస్తామని హెచ్చరిస్తున్నాము.కోడి అమరేందర్ యాదవ్బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు



# అచ్చంపేటలో తులసీమాత పూజ ఘనంగా

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట టౌన్ :- శ్రీ ఆంజనేయ అయ్యప్పస్వామి దేవాలయం ఉత్తర కోనేరు ప్రాంగణంలో అంజనీమాత సేవాసమితి ఆధ్వర్యంలో తులసీమాత పూజ ఘనంగా నిర్వహించారు. శాస్త్రోక్తంగా చేపట్టిన ఈ పూజలో మహిళలు భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు.పూజా వేళ తులసి కోటను పూలతో అలంకరించి, శ్రీ సత్యనారాయణ స్వామి చిత్రపటాన్ని ప్రతిష్ఠించారు. కోట చుట్టూ రంగులతో ముగ్గులు వేయడంతో పాటు దీపాలను వెలిగించడం ద్వారా ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. అనంతరం తులసీమాత పాటను ఆలపిస్తూ మంగళ హారతులు ఇచ్చారు.కార్యక్రమంలో అంజనీమాత సేవాసమితి అధ్యక్షురాలు రాజపుత్ర సునీతాబాయి, శివ్వా కృష్ణవేణి, ఓబులశెట్టి హేమలత, భూపని చంద్రకళ, హైమావతి, మంజుల, సీతమ్మ, కవిత, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పాత చర్ల శివాలయం వద్ద భారీ అన్నదానం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాచర్ల మండలం పాతచర్ల గ్రామంలో శివాలయం వద్ద కార్తీక మాసం ఆఖరి సోమవారం సందర్భంగా భారీఅన్నదాన కార్యక్రమం జరిగింది. భక్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న అన్నదాన కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ. చర్ల మండల ధర్మ రక్షణ కమిటీ. సభ్యులు. చర్ల మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుజువ్వడి కృష్ణారావు

ప్రజా గొంతుక ప్రతినిధి (ఇంద్రాల హరీష్),కోరుట్ల కోరుట్ల మండలం జోగన్ పల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ గృహ నిర్మాణం పూర్తయి గ్రామానికి చెందిన పసుల అన్నపూర్ణ కృష్ణ ల నూతన గృహప్రవేశ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుజువ్వడి కృష్ణారావు పాల్గొని అన్నపూర్ణ కష్టాలలో అభినందించారు నియోజకవర్గంలో మరిన్ని ఇల్లు త్వరలోనే మంజూరు కానున్నట్టుజువ్వడి కృష్ణారావు పేర్కొన్నారు అనంతరం గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి తో కలిసి పరిశీలించారుఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతోపాటు బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెనుమాండ్ల సత్యనారాయణ నియోజకవర్గంయువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి,కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బిట్కు సహదేవ్,ఇంద్రాల అశోక్,సైదు గంగాధర్,బలవంత రెడ్డి, మహేష్ జనార్ధన్ రాహుల్ రెడ్డి తదితరకాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# యుటిఎఫ్ మండల కమిటీ ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు టీఎస్ యుటిఎఫ్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులు గా కోదాటి మధుసూదన్, ప్రధాన కార్యదర్శి గా భూతం సైదులు, ఉపాధ్యక్షులు గా అక్కినపల్లి యాదగిరి మహిళా ఉపాధ్యక్షులుగా పి విజయనిర్మల కోశాధికారి గా ఎం సురేష్ ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ గా జి వీరన్న మహిళా కార్యవర్గ సభ్యులుగా యాస్మిన్ తబస్సు %శీ%, రాణిని ఎన్నుకున్నారు కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నర్రా శేఖర్ జిల్లా కార్యదర్శి పేరుమల్ల వెంకటేశం పుట్ట శ్యామ్ కుమార్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు



## దుర్గా భవాని ఫ్రూట్స్ అండ్ ఫ్లవర్ మర్చంట్ ను సద్వినియోగం చేసుకోవాలి

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్ 17)సూర్యాపేట: దుర్గా భవాని ఫ్రూట్స్ అండ్ ఫ్లవర్ మర్చంట్ ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కుడ కుడ రోడ్ లో ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ఎదురుగా నిర్వహకులు కందుకూరి క్రాంతి కుమార్ ఉపేంద్ర ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన దుర్గా భవాని ఫ్రూట్స్ అండ్ ఫ్లవర్ మర్చంట్ ని సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. సంపూర్ణ ఆరోగ్యానికి దోహదపడే ఫ్రూట్స్, వివాహాది, శుభకార్యాలకు ఉపయోగపడే ఫ్లవర్స్ ని నాణ్యమైనవి విక్రయించి వినియోగదారుల మన్ననలను పొంది వ్యాపారంలో రాణించాలని ఆకాంక్షించారు. నిర్వాహకులు మాట్లాడుతూ తాజా ఫ్రూట్స్ అండ్ ఫ్లవర్స్ సరసమైన ధరలకే తమ వద్ద లభిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తన్వీర్ పాషా,నాగుల వాసు, సుశాంత్, చెర్రీ, పత్తేపురం త్రిశూల్, కందుకూరి సోమేశ్, బోడ విష్ణు, యాదాసు పాండయ్య తదితరులు పాల్గొన్నారు



# నవంబర్ 23న జరిగేమాలలరణభేరి

మహాసభ ను విజయవంతం చేయాలి మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి, చెన్నయ్య ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్ 17)సూర్యాపేట:మాలలకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి ,చెన్నయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని రైతు బజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పంగరెక్కల సంజయ్ ఆధ్వర్యంలో మాలల రణభేరి మహాసభ పోస్టర్ ను సోమవారం ఆవిష్కరించారు. అనంతూ ఆయన మాట్లాడుతూ సుప్రీం కోర్ట్ సూచనలకు విరుద్ధంగా 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేసి మాలలకు అన్యాయం చేశారని చెప్పారు. రోస్టర్ పాయింట్లు సవరణ చేయాలని, దీని వల్ల వచ్చే ఐదు శాతం ఉద్యోగ అవకాశాలు కూడా మాలలకు దక్కకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని అన్నారు. పెండింగ్ లో ఉన్న ఎస్సీ విద్యార్థుల స్కాలర్షిప్ ను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మాలల కోసం ప్రత్యేకమైన మాల కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్ల నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులపై శ్వేత పత్రం విడుదల చేసి నిధులను ఖర్చు చేయని అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ అన్యాయాన్ని ప్రశ్నించేందుకే నవంబర్ 23న హైదరాబాదు సరూర్ నగర్ స్టేడియం లో మాలల రణభేరి మహాసభకు లక్షమంది మాలలు తరలివచ్చి మహాసభ ను జయప్రద చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బొల్లెదు వినయ్, సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి అనుములపురి కృష్ణ, మాల మహానాడు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సరళ, రాష్ట్ర మహిళా కార్యదర్శి సుమలత, నల్గొండ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు మధుబాబు, మాల మహానాడు జిల్లా అధ్యక్షురాలు సావిత్రి, రవికాంత్, లలిత, విజయ్, మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## ప్రచురణార్థం చెకుముఖి సైన్స్

### సంబరాలు - 2025 పాఠశాల స్థాయి పరీక్ష

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/17 పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అశ్వాపురం మండల కేంద్రంలో పాఠశాల యందు జనవిజ్ఞాన వేదిక తెలంగాణ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే చెకుముకి సైన్స్ సంబరాలు లో భాగంగా ఈ సంవత్సరం కూడా నిర్వహించడం జరుగుతుంది. దీనిలో భాగంగా అశ్వాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8, 9, 10 తరగతు లకు స్కూల్ స్థాయి పరీక్ష నిర్వహించడం జరిగింది. మండల్ స్థాయి నవంబర్ 21, జిల్లా స్థాయి నవంబర్ 28, రాష్ట్రస్థాయిలో డిసెంబర్ 12 నుండి 14 లోపు నిర్వహిస్తున్నారు. కాబట్టి పిల్లలు అందరూ ఈ పరీక్షను సద్వినియోగం చేసుకోని మీ యొక్క సైన్స్ టాలెంట్ ను చూపించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి యోగితా వేణి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్లపై సమీక్ష, ఆసక్తి లేని లబ్ధిదారుల తొలగింపు





ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీడీవో జి. తిరుపతి ఆధ్వర్యంలో సోమవారం ఇందిరమ్మ ఇండ్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పెద్దపల్లి హౌసింగ్ డిప్యూటీ ఈఈ హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ%'%ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో లబ్ధిదారులు ఎవరైనా నిర్మాణానికి ఆసక్తి చూపకపోతే, వారి పేర్లను తగిన కారణాలతో జాబితా నుండి తొలగించాలని సూచించారు. మండల వ్యాప్తంగా ఇప్పటికే నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత శాఖాధికారులకు ఆదేశాలు జారీచేశారు. ప్రతి లబ్ధిదారుడు సమయానుసారం పనులు పూర్తి చేయాలని, నాణ్యతపై ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ షబ్బీర్ పాషా, మండల హౌసింగ్ ఏఈ, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మేస్త్రీలు తదితరులు పాల్గొన్నారు.



## శివంపేట మండల పాస్టర్ నూతన కమిటీ నియామకం.

ప్రెసిడెంట్ గా కృపా చంద్రపాల్ ఏకగ్రీవ ఎన్నిక. శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 17:మెదక్ జిల్లా. శివంపేట మండలం పాస్టర్స్ నూతన కమిటీని సోమవారం నాడు ఎన్నుకోవడం జరిగింది,ఎన్నికి కార్యక్రమానికి మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో గల చర్చిలకు సంబంధించిన పాస్టర్స్ హాజరు కావడం జరిగింది. మండల పరిధిలోని దుర్గి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అందరి కోరిక మేరకే ఈ నూతన పాస్టర్స్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది,ఈ సందర్భంగా అందరూ పాస్టర్స్ అభిప్రాయాల మేరకే అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా నవాబుపేట పాస్టర్ కృపా చంద్రపాల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వైస్ ప్రెసిడెంట్ గా లాజర్(పోతుల బోగుడ),జనరల్ సెక్రెటరీ సెక్రెటరీ గా ఓబుల్లోజు కరుణాకర్,(ఉసిరిక పల్లి) జాయింట్ సెక్రెటరీ సెక్రటరీగా ఆనంద్ (గుండ్లపల్లి) ట్రెజరర్ గా సత్యం,(కొంతాన్ పల్లి) ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్లుగా మార్కు ( శివంపేట) ఏసయ్య (కొత్తపేట), జకర్యా,(అల్లిపూర్), జోన తాను, (అల్లీపూర్), లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో మాజీ ప్రెసిడెంట్ తిమోతి,శిరోమణి, ఫిలిప్, ఇతర పాస్టర్లు కూడా పాల్గొన్నారు.

## గడ్డి మందు తాగి చికిత్స పొందుతూ యువకుడు మృతి



తరిగొప్పుల మండలం ప్రజా గొంతుక మండలంలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన పల్లె సంజయ్ (19) అనే యువకుడు ప్రేమ విఫలం కావడంతో నిన్నటి రోజున అనగా ఆదివారం సాయంత్రం వేళలో గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా గ్రహించిన కుటుంబ సభ్యులు బాధితుడిని చికిత్స నిమిత్తం వరంగల్ లోనిఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతున్న యువకుడు సంజయ్ ఈరోజు మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో మృతి చెందారు.

## కంకర రోడ్డుతో ప్రయాణికుల కష్టాలు.. తీరేది ఎప్పుడు..?



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఓదెల మండలం పొత్కపల్లి%–%కాల్వశ్రీరాంపూర్ రహదారి స్థానికులకు నరకయాతనగా మారింది. ఈ రోడ్డుపై కేవలం కంకర వేయించి నెలలుగా పనులు నిలిపేయడంతో ప్రతి రోజు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాహనాలు వెళ్లే ప్రతిసారి ఎగిసే ఘోర దుమ్ముతో చిన్నారులు, వృద్ధులు, రోగులు పెద్దలు ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారు. బైక్ స???లు, ఆటోలు, ట్రాక్టర్లు దుమ్ములోనే ప్రయాణించాల్సి రావడంతో ప్రమాదాల ముప్పు పెరుగుతోంది. రహదారి దెబ్బతినడంతో గ్రామాలకు వస్తువుల రవాణా, అత్యవసర సేవలకూ అంతరాయం ఏర్పడింది. అసంపూర్తిగా వదిలేసిన పనులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, రోడ్డును శాశ్వతంగా పూర్తి చేసి ప్రయాణ సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యేకు, ఆర్అండ్‌బీ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. వెంటనే చర్యలు తీసుకుని ప్రజలకు ఉపశమనం కల్పించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

## సముద్రాల హర్షిని పుట్టినరోజు సందర్భంగా అన్నదానం

ప్రజాగొంతుక ప్రతినిధి/జనగామ:పట్టణానికి చెందిన సముద్రాల హర్షిని పుట్టినరోజు సందర్భంగా వారి తల్లిదండ్రులు సముద్రాల సందీప్ గౌతమి లు జనగామ జిల్లా ఆసుపత్రి వద్ద వైద్యం కోసం వచ్చిన ప్రజలకు ఒక పూట ఆకలిని తీర్చి ఘనంగా తమ కూతురు జన్మదిన వేడుకలు జరిపించారు. ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్,ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజు మాట్లాడుతూ పుట్టినరోజు జరుపుకుంటున్న సముద్రాల హర్షిని చిట్టితల్లికి అమ్మ ఫౌండేషన్ టీం తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరు ప్రజలు వారి పుట్టినరోజు వేడుకలు సందర్భంగా నిరుపేద కుటుంబాలకు నిరాశ్రయులకు అనాధలకు ఒక పూట ఆకలి తీర్చి జరుపుకోవాలని భారత దేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సేవ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ రవి,బింగి నరసింహులు,ఉల్లెంగుల మణీ, వెంగళ వరుణ్,అప్పు పాల్గొన్నారు.



## సంక్షేమ గురుకులంలో ఘనంగా స్వయం పాలన దినోత్సవం



ఉత్తములకు బహుమతుల ప్రధానం. అభినందించిన ప్రిన్సిపాల్ డాక్టర్ టి. రాములు. ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండలం కృష్ణాపురంలో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఆనందోత్సాహాలతో జరిగినది. ఈ సందర్భంగా గురుకులంలో 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్ విద్యార్థులు వివిధ రకాల ఉపాధ్యాయ హెూదాల్లో తమ మిత్రులకు పాఠాలు బోధించారు. అదేవిధంగా ఉదయం నుండి రాత్రి స్టడీ అవర్స్ వరకు సెక్రెటరీ, జోనల్ ఆఫీసర్,ప్రిన్సిపాల్ తదితర పోస్టుల్లో అన్నీ తామే అయి కళాశాలను నడిపించి వాహ్వా అనిపించారు. సాయంత్రం జరిగిన ప్రత్యేక సమావేశంలో విద్యార్థులు త అనుభవాలను మిత్రులతో పంచుకున్నారు. అనంతరం కళాశాల ప్రధానోపాధ్యాయులు డా. టీ. రాములు ఉత్తతమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి బహుమతులు అందజేశారు. అదేవిధంగా అన్ని హెూదాల్లో ఉత్తమంగా అభినయించిన విద్యార్థులను అభినందిస్తూ బహుమతులను బహూకరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఐనాల సైదులు, అధ్యాపక ఉపాధ్యాయులు సత్యం రామయ్య,సుధాకర్ రామా చారి,అంజయ్య బొక్క నాగేశ్వరరావు శ్యామ్ సన్ ఆర్. సతీష్ ఎస్ కె మౌలాలి,శరత్,రాధిక, కోట నాగలక్ష్మి సంజీవరావు,సలీమ్ మహేష్,రామకృష నాగే%శ%ద్రం తదితరులు పాల్గొన్నారు.



## గ్రంథాలయ పాఠకులకు ఉపన్యాస పోటీలు.

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్

ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి రిపోర్టర్/నూక రాందాసు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం , నాల్గవ రోజు విద్యార్థిని విద్యార్థులకు, గ్రంథాలయ పాఠకులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని ఉపన్యాస పోటీలు సరస్వతీ మాతకు పూలదండ వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సెక్రటరీ సరిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంతటి అన్నయ్య మాట్లాడుతూ, విద్యార్థులు, వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులు జిల్లా గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను చదివి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తెలియజేయడం జరిగింది. విద్యార్థి దశ నుండే విద్యార్థులు గ్రంథాలయానికి రావడం అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ పోటీలకు వివిధ పాఠశాలల నుండి దాదాపు 45 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా టీచర్లు కె. సారయ్య, కె. వెంకటస్వామి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో టీచర్ ఎం.డి హుస్సేన్ ,గ్రంథాలయ జూనియర్ అసిస్టెంట్ గఫార్, గ్రంథాలయ సిబ్బంది వై. మౌళి, యూనస్ ఖాద్రీ , స్వరూప, వివిధ పాఠశాలల నుండి వచ్చిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు



## జర్నలిస్టుల సమస్యలపై పోరాటానికి కృషి చేస్తా.

టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు శంకర్ దయాళ్ చారి. శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 17 :మెదక్ జిల్లా పరిధిలోని అన్ని మండలాల్లో పనిచేస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల పక్షాన, వారు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరంగా పోరాటం చేయడానికి టీయూడబ్ల్యూజే (ఐజేయు) పక్షాన నిరంతరంగా సిద్ధంగా ఉన్నామని జిల్లా అధ్యక్షులు శంకర్ దయాళ్ చారి అన్నారు. జిల్లాలోని చిన్న శంకరంపేట్, చేగుంట, తూప్రాన్, మనోహరాబాద్, సభ్యత్వ నమోదు నిర్వహించారు. కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షులు శంకర్ దయాల్ చారి మాట్లాడుతూ. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్, హెల్త్ కార్డులు మంజూరి అయ్యేవరకు పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డీజి శ్రీనివాస్ శర్మ, ఐజెయు సభ్యులు బుక్క అశోక్ గుప్తా, జిల్లా ఉపాధ్యక్షులు రామాచారి, జిల్లా జాయింట్ సెక్రెటరీ ఆంజనేయులు గౌడ్, సీనియర్ జర్నలిస్టులు శ్రీధర్, వెంకన్న బాబు, దేవరాజు, చంద్రం గౌడ్, కుమ్మరి యాదగిరి, రాచర్ల నరేందర్ ,కృష్ణ గౌడ్, సందీప్, రఘుపతి బాల్ చంద్రం తదితరులు ఉన్నారు.



## ఉద్యోగులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి

ప్రజాగొంతుక ప్రతినిధి/జనగామ:ఉద్యోగులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని జనగామ జిల్లా టీఎన్జీవోఎస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఖాజా షరీఫ్ అన్నారు. భాగ్యనగర్ టీఎన్జీవోఎస్ గచ్చిబౌలి హెూసింగ్ సొసైటీ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉద్యోగులను ఉద్దేశించి వారు మాట్లాడారు. తెలంగాణా రాష్టం కోసం 48 రోజులుగా సకల జనుల సమ్మె చేసిన ఉద్యోగులది తెలంగాణా రాష్ట్ర సాధనలో కీలక పాత్ర కాదా అని డిమాండ్ చేశారు. గత 125 రోజులుగా నిరసన చేస్తున్న పట్టించుకపోవడం బాధాకరం అని గత ప్రభుత్వం ఇస్తా అని మోసం చేసింది అని,తెలంగాణా రాష్ట్ర అభివృద్ధి లొ ఉద్యోగులది కీలక పాత్ర పోసిస్తున్నారని తెలియజేశారు. మేము ప్రభుత్వానికి వ్యతిరేకం కాదని,125 రోజులనుండి నిరసన చేస్తున్న ఉద్యోగుల సమస్యలను గౌరవ ముఖ్యమంత్రి పరిశీలన చేసి న్యాయం చేయాలని గుర్తు చేశారు. వారి వెంట జనగామ జిల్లా కార్యదర్శి పెండెల శ్రీనివాస్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెర్వారం ప్రభాకర్,ప్రచార కార్యదర్శి నాగార్జున్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేన్,33 జిల్లాల అధ్యక్షులు,కార్యదర్శులు వేల మంది హౌసింగ్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం18నవంబర్2025

# నందికొండ మునిసిపాలిటీ హిల్ కాలనీలో మాదిగ ఆత్మీయసమ్మేళనం



నల్గొండ జిల్లా ప్రతినిధి/ ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:17 నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నందికొండ మునిసిపాలిటీ హిల్ కాలనీలో మాదిగ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో భాగంగా కార్తీక మాసం చివరి సోమవారం రోజున వనభోజన కార్యక్రమం నిర్వహించడం జరిగినది కార్యక్రమంలో మా రాజుల సేవా సంఘం మరియు బీజేఆర్ సేవా సంఘం సభ్యులు, ప్రముఖులు పాల్గొన్నారు

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం పుట్టపాడు పాఠశాలలో నవంబర్ 14 పండిట్ జవహర్లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మహేందర్ బహదూర్ సమక్షంలో బాలల దినోత్సవ వేడుకలు ఎంతో సంబరంగా ఆనందంగా ఉత్సాహంగా విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ఆటపాటలు నృత్యాలు ఇంకా అనేక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపీడీవో రామకృష్ణ,ఎంపిఓ శ్రీశైలం పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల పట్ల ప్రేమ కలిగి ఉండాలని వారిని స్వేచ్ఛగా ఆనందంగా బాల్యాన్ని గడిపే విధంగా వారిని ప్రోత్సహించాలని వారికి ఉన్న సామర్థ్యాలను మెరుగుపరచాలని తల్లిదండ్రులను కోరారు.జిల్లా కలెక్టర్ గా మ్యాడం హరిహరన్,జిల్లా విద్యాధికారిగా చిల్ల శ్రీజ,మండల విద్యాధికారిగా పొగాకు వైష్ణవి,అదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా చౌట శ్రీవల్లి బాధ్యతలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి ధర్మమే సమాజంలో గుర్తింపునిస్తుంది : కార్పొరేటర్రాగం



శేరిలింగంపల్లి ప్రతినిది, నవంబర్ 17 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి డివిజన్ కొండాపూర్ ఎంపీపీఎస్ పాఠశాలలో హెచ్ఎం శేగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఉద్యోగ విరమణ కార్యక్రమంలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డిని ఉపాధ్యాయులతో కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ%ూ% ప్రధానోపాధ్యాయులు శేగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అందించిన సేవలు చిరస్మరణీయంగా గుర్తుండి పోతాయన్నారు. 35 సంవత్సరాలు సుదీర్ఘ కాలంలో వెలకట్టలేని సేవలందించి, ఎలాంటి మచ్చ లేకుండా ఒక క్రమశిక్షణతో ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థాయికి ఎదిగేలా విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత దక్కించుకుని ఎలాంటి చెడ్డపేరు లేకుండా కృషి చేసినటువంటి వారికి, వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. వృత్తి ధర్మమే సమాజంలో గుర్తింపునిస్తుందని వారి శేష జీవితం మంచి ఆరోగ్యంతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఆటపాటలతో అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టీఎస్ రంగారెడ్డి అధ్యక్షులు శ్యామల మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణ రెడ్డి, మండల పిఆర్టియు అధ్యక్షులు హనుమంతు, గౌరవ అధ్యక్షులు రాఘవేందర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్ర రెడ్డి, కొండాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రయ్య, ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, పిఆర్టియు నాయకులు శివరాజ్,అనంత్ రెడ్డి, నాగయ్య, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని వినతి




శేరిలింగంపల్లి ప్రతినిధి, నవంబర్ 17 (ప్రజాగొంతుక) : ముజఫర్ అహమ్మద్ నగర్,(ఎం.ఎ.నగర్ )లో మంచినీటి సమస్యను పరిష్కరించాలని హాఫీజ్ పేట్ లోని వాటర్ వర్క్స్ కార్యాలయంలో జనరల్ మేనేజర్ ను యం సి పి ఐ (యు)నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మియాపూర్ ముజఫర్ అహ్మద్ నగర్ బస్తీలో వెనుక భాగంలో ఉన్న నాలుగు లైన్లు లో ఉన్న ప్రజలకు సరిగ్గా నీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అంతేకాకుండా ముజఫర్ అహ్మద్ నగర్ రోడ్ నెంబర్ -01 లో అండర్ డ్రైనేజ్ లైన్ పూర్తిగా దెబ్బతిన్నదని అంబేద్కర్ విగ్రహం ఉన్న రోడ్డులో అండర్ డ్రైనేజ్ లైన్ పూర్తిగా లీకై రోడ్డుపైకి మురుగునీరు పొంగిపొర్లుతుందని తెలిపారు.దీంతో దుర్వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కాగా త్వరితగతిన సమస్యను పరిష్కరించాలని అన్నారు. ఈ క్రమంలో వారు స్పందిస్తూ నవంబర్ చివరి వారంలోగా తమ సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యం సిపిఐ(యు) సీనియర్ నాయకురాలు కుంభం సుకన్య మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్, సహాయ కార్యదర్శి పల్లె మురళి డివిజన్ కమిటీ సభ్యులు శివాని,ఇందిరా బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు 35 లక్షల రూపాయల అంచనా వ్యయంతో స్టాఫ్ రూమ్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/ 17 మరియుకంప్యూటర్ రూమ్ ను ప్రారంభించిన పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మణుగూరు మండలం సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు 35 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన స్టాఫ్ రూమ్ మరియు కంప్యూటర్ రూమ్ ను ప్రారంభించిన పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే. మాట్లాడుతూ 2008 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ రాజశేఖర్ రెడ్డి గారితో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేయాలి అని వారి దృష్టికి తీసుకు వెళ్లడంతో నిధులు మంజూరు చేశారని తెలిపారు. పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టినప్పటినుండి ఇప్పటివరకు అంచలంచలుగా డిగ్రీ కళాశాల భవనాలను, వసతులను, రోడ్డు మరియు కళాశాల ప్రాంగణ ప్రహరీ గోడ వంటి పనుల కోసం ప్రభుత్వంతో మాట్లాడి నిధులను మంజూరు చేయించుకోవడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. అనుభవజ్ఞులైన బోధన సిబ్బంది ని ఏర్పాటు చేయడం జరిగిందని విద్యార్థులకు తెలియపరుస్తూ మంచి క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నతమైన శిఖరాలకు చేరాలని విద్యార్థులకు తెలిపిన పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ , ఇంచార్జ్ జీఎం డివి రామారావు , ఎస్ ఓ 2 జి ఎం బి శ్రీనివాస చారి . డీజీఎం ఎస్ రమేష్ , ఐటీడీఏ ఈఈ మధుకర్. డీజీఎం పర్సనల్ జి శివప్రసాద్ , ఎమర్వో నరేష్ , ఎంపీడీవో శ్రీనివాస్ ఎంపీఓ వెంకటేశ్వర రావు , డీజీఎం పర్సనల్ .ఎకౌంట్స్ అనురాధ . మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ , టౌన్ అధ్యక్షులు శివ సైదులు , శివాలయం చైర్మన్ కూచి?

# గచ్చిబౌలిలో హైడ్రా కూల్చివేతలు



శేరిలింగంపల్లి ప్రతినిధి, నవంబర్ 17 (ప్రజా గొంతుక) : హైడ్రా మరోసారి కూల్చివేతలు చేపట్టింది. అయితే ఈసారి వీకెండ్ లో కాకుండా సోమవారం ఉదయమే కూల్చివేతలు చేపట్టడం గమనార్హం. గచ్చిబౌలిలోని ఫెర్టిలైజర్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎంప్లాయీస్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీ లే ఔట్లో సంధ్యా కన్వెన్షన్ యజమాని శ్రీధరరావు ఆక్రమణలపై పలువురు బాధితులు హై కోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం గత మంగళవారం సంధ్యా శ్రీధర్ రావు పై తీవ్ర ఆక్షేపణ వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. రహదారులు ఆక్రమించి పలు నిర్మాణాలు చేపట్టడాన్ని సీరియస్ గా పరిగణించింది. మొత్తం 20 ఎకరాల పరిధిలో వేసిన లేఔట్లో 162 వరకు ప్లాట్లుండగా.. అందులోని మెజార్టీ ప్లాట్లు తనవే అనే ఉద్దేశ్యంతో రహదారులు, పార్కులు ఆక్రమిస్తే వ్యవస్థలు చూస్తూ ఊరుకోవని హెచ్చరించింది. హైడ్రా అందుకే ఆక్రమణలను తొలగించిందని పేర్కొంది. ఒకసారి లే ఔట్ వేస్తే.. అదే కొనసాగుతుందని స్పష్టం చేసింది. సంధ్యా శ్రీధర్ రావు రహదారుల ఆక్రమణలను ఇటీవల హైడ్రా తొలగించిన విషయం తెలిసిందే. ఈ విషయమై సంధ్యా శ్రీధరరావు హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసు విచారణలో భాగంగా జస్టిస్ విజయ్‌సేన్ రెడ్డి పై వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా బాధిత ప్లాట్ యజమానులు కూడా వారి గోడును హైకోర్టుకు విన్నవించుకున్నారు. లే ఔట్లో సరిహద్దులన్నీ చెరిపేసి ఇష్టానుసారం నిర్మాణాలు చేపడుతున్నారని సంధ్యా శ్రీధర్‌రావుపై ఫిర్యాదు చేశారు. ఎక్కువ ప్లాట్లు కొని.. తమను భయపెట్టి మిగతావి కూడా సొంతం చేసుకోవాలని సంధ్యా శ్రీధరరావు ప్రయత్నించారని న్యాయస్థానం దృష్టికి తీసుకువెళ్లారు. ఎక్కువ ప్లాట్లు తనవే ఉన్నాయని.. లే ఔట్‌లోని రహదారులు, ఆ పక్కనే ఉన్న తమ ప్లాట్లు, పార్కులు సరిహద్దులు పట్టించుకోకుండా నిర్మాణాలు చేపట్టారని హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇదేమని అడిగితే తమపై దాడి చేసేవారని బాధితులు తెలిపారు.ఓ ప్లాట్ యజమానురాలిపై దాడి చేయడమే కాకుండా తప్పుడు కేసులు కూడా పెట్టారని సంధ్యా శ్రీధర్ రావుపై బాధితులు ఫిర్యాదు చేశారు. ఇందుకు గాను సంధ్య శ్రీధర్‌రావుకు రూ. 10 లక్షలు సుప్రింకోర్టు ఫైను విధించిన విషయాన్ని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. తమ ప్లాట్లు చూడడానికి కూడా వీలు లేకుండా చేశారని వాపోయారు. నేరుగా దాడులు చేసి భయభ్రాంతులకు గురి చేసిన సమయంలో తాము హైడ్రాను ఆశ్రయించామని బాధితులు తెలిపారు. హైడ్రా అధికారులు వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలించి రహదారుల ఆక్రమణలను నిర్ధారించాక చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. మాకు పెట్టిన ఇబ్బందులను కోర్టుకు విన్నవించారు కోవడానికే తాము ఈ కేసులో ఇంప్లీడ్ అయ్యామని చెప్పారు.బాధితుల ఫిర్యాదులన్నీ విన్నాక జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి ఇప్పటికే రహదారుల పునరుద్ధరణకు తాము హైడ్రాకు సూచించామని బాధితులకు తెలిపారు. అందులోని ప్లాట్ల యజమానులకు అండగా హైకోర్టు ఉంటుందని ధైర్యం చెప్పారు. లే ఔట్‌లోని రహదారులను, పార్కులను పునరుద్ధరించాలని హైడ్రాకు హైకోర్టు మరోసారి సూచించింది. ఫైనల్ హియరింగ్ కోసం ఈనెల 18వ తేదీకి కేసును వాయిదా వేసింది. ఈ నేపథ్యంలోనే హైడ్రా సోమవారం ఉదయం కూల్చివేతలు చేపట్టింది. ఫెర్టిలైజర్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎంప్లాయీస్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లేఔట్ లో అక్రమ కట్టడాలను నేలమట్టం చేసింది. అనుమతులు లేని షెడ్స్ కట్టడాలను తొలగించారు హైడ్రా సిబ్బంది.

# తల్లితండ్రులు,వయోవృద్ధులు మెయింటెనెన్స్ మరియు పోషణసంక్షేమ చట్టం2007పైఅవగాహన సదస్సు..



ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మనోజ్ కుమార్ రెడ్డి.ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా.మహిళాశిశు సంక్షేమశాఖఆధ్వర్యంలోఇటిక్యాలమండలంలోనిఇటిక్యాల,ఎర్రవల్లి,గ్రామపంచాయతీకార్యదర్శులకు మరియుఅంగన్వాడీటీచర్లకు తల్లితండ్రులకు జిల్లా ట్రైని డిప్యూటీ కలెక్టర్ మనోజ్ కుమార్ రెడ్డిఆధ్వర్యంలోవయోవృద్ధులచట్టాలపైఅవగాహనకార్యక్రమంనిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మనోజ్ కుమార్ రెడ్డి మీడియాతోమాట్లాడుతూసమాజంలోతల్లిదండ్రులు వయోవృద్ధుల పోషణ మరియుసంక్షేమ చట్టం2007కేంద్రప్రభుత్వం ఏర్పాటు చేసింది కానీ పిల్లల మీద ప్రేమ వల్లకుటుంబప్రతిష్టదిగజారుతుందన్న భయం వల్ల కేసు లావాదేవీలను నడిపేందుకుఎంతోకాలాన్ని,డబ్బునువెచ్చించవలసిరావడంవంటికారణాలతోచాలామందితల్లిదండ్రులు తమ పిల్లలపై ఈ రకమైన కేసులను వేయడం లేదు అందుకే పెద్దవారికి అవసరమైన పోషణసంరక్షణవిషయాలలోసులభమైనవేగవంతమైనన్యాయసహాయాన్నిఅందించేందుకున్యాయస్థానాలతోసంబంధం లేనిప్రత్యేకచట్టంతల్లిదండ్రుల వయోవృద్ధుల పోషణ మరియుసంక్షేమ చట్టం2007తీసుకురావడం జరిగింద నీ ట్రైని కలెక్టర్ మనోజ్ కుమార్ రెడ్డి అన్నారు. అలాగే టోల్ ఫ్రీ నెంబర్ 14567 ఉందిదీనినికూడాఉపయోగించుకోవచ్చు అని ఆయనచెప్పారు.కాబట్టి గ్రామంలోఉండేప్రతిఒక్కరుకుఈయొక్కచట్టాన్నిఈయొక్కచట్టనియమాలు ప్రతి ఒక్కరికి తెలియజేయాలి కాబట్టి గ్రామంలో కార్యదర్శులు అంగన్వాడిటీచర్లు,గ్రామంలోఉండేవయోవృద్ధులుమరియుతల్లితండ్రులకుచట్టాలుచేరవేయాలనిచెప్పడంజరిగింది.అలాగేబాల్యవివాహాలు గురించి అవగాహన కల్పించారుఎవరైనాచిన్న వయస్సులో అనగా అమ్మాయికి18సం,అబ్బాయికి 21సం,నిండక ముందేఎవరైనాపెళ్లిచేసినట్లయితేలేదాచేయాలనిచూసినా1098కుసమాచారం ఇవ్వాలని ఆయనతెలిపారు.కాబట్టిబాల్యాన్నికాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉంటుందని ఆయన తెలియజేశారు.ఈ,కార్యక్రమంలోఎర్రవల్లి,ఇటిక్యాలతహసీల్దార్ నరేష్,బద్రప్ప,ఎంపీడీఓ అజర్మొహినిద్దీన్,ఎంపీఓ సునీల్,ఎంఇఓ అమీర్ పాషా,మెడికల్ ఆఫీసర్ శరణ్య,ఐసిడిఎస్,సూపర్వైజర్స్,జయమ్మ,పరమేశ్వరి,సిహెచ్ఎల్,సూపర్వైజర్,నవీన్,కార్యదర్శులు,అంగన్వాడిటీచర్లుతదితరులుపాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# అందెశ్రీ మరణం సాహితీ రంగానికి తీరని లోటు



ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్ 17)సూర్యాపేట: సామాజిక అధ్యయన వేదిక ఆధ్వర్యంలో అందే శ్రీ సంస్మరణ సభను సూర్యాపేటలోని టి పి టి ఎఫ్ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వేదిక కన్వీనర్ లింగంపల్లి భద్రయ్య మాట్లాడుతూ తెలంగాణకు అపురూపమైన సాహిత్యాన్ని అందించిన అందెశ్రీ లేకపోవడం తెలంగాణ సాహిత్య సమాజానికి తీరనిలోటని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో టి పి టి ఎఫ్ రాష్ట్ర బాధ్యులు ఎం .కృష్ణారెడ్డి మాట్లాడుతూ సమరశీల స్వభావం కలిగి ,నైతిక విలువలు కలిగిన ఆశు కవి మరణం నేటి సమాజానికి తీరని లోటుని తెలిపారు. డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రేపాక లింగయ్య మాట్లాడుతూ ప్రజా సంక్షేమం పట్టని పాలకులను ఎప్పటికప్పుడు తూర్పార పట్టడంలో వెనకడుగు వేయకుండా నిష్కలమషంగా పనిచేసిన ప్రజా కవి అందెశ్రీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వేదిక కో కన్వీనర్ షేక్ ఉమర్, నరసయ్య, వెంకట్ రెడ్డి,మాధవ రెడ్డి, వెంకట్ యాదవ్, డి టీ ఎఫ్ బాధ్యులు బయ్యా దేవేందర్, తండు వెంకట్ నారాయణ,జి వెంకటేశ్వర్లు, నకరికంటి వెంకన్న తదితరులు పాల్గొని నివాళులర్పించారు.



# ఢిల్లీలో జగిత్యాల జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు

జగిత్యాల జిల్లా నవంబర్ 17 ప్రజా గొంతుక న్యూస్ ఢిల్లీలోని జంతర్ మంతర్ ధర్నా చౌక్ లో శాంతియుతంగా పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో సభ నిర్వహించడం జరుగుతుంది సి జె ఐ గవాయ్ సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడిని కండిస్తూ నిందుతునిపై ఇంతవరకు కేస్ పెట్టలేదు ఇప్పటికైనా కేస్ పెట్టాలని మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా నుండి ఎంఆర్పిఎస్ జిల్లా నాయకులు ఢిల్లీ వెళ్లారు, వెళ్లిన వారిలో ఏం ఆర్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగరపు మురళి, ఏం ఎస్ పి జిల్లా అధ్యక్షులు దుమాల గంగారాం, జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్పల్లి లక్ష్మన్, జిల్లా ఉపాధ్యక్షులు, బోనగిరి కిషన్, ఎండపల్లి మండల్ అధ్యక్షులు చెన్న కుమార స్వామి,తదితరులు పాల్గొని నిర్వహించడం జరిగింది




# సిద్దేశ్వరుని దర్శించుకున్న జిల్లా జడ్జి

## శాలువలతో సన్మానించిన గుట్ట చైర్మన్ మల్లారెడ్డి..

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా జనగామ జిల్లా జడ్జి బచ్చన్నపేట మండలం, కొడవటూర్ గ్రామంలో శ్రీ సిద్దేశ్వర స్వామి వారిని దర్శించుకొని, అభిషేకం కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం లో సిద్ధేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి శాలువాలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆలయ ఈఓ డైరెక్టర్లు, ఆలయ సిబ్బంది, మరియు అర్చకులు పాల్గొనడం జరిగింది.





# వైద్యాశాలలు ప్రారంభం

ప్రజాగొంతుక (పాపన్నపేట, నవంబర్ 17) మండల పరిధి లోని చీకోడ్,నాగ్సాన్ పల్లి గ్రామాలలో నూతన ప్రభుత్వ పశు వైద్యాశాల లను మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా.ఎస్,వెంకటయ్య,వైద్యాధికారిణి డా.సౌమ్య,అధికారులు సిబ్బంది..ప్రవీణ్ సతీష్, కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్ రెడ్డి, శ్రీనివాస్, గౌస్,భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యా, భోజనం అందించాలి

విద్యార్థులకు మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని మధ్యాహ్నం అందించాలి. మండల ఏపీఎం శ్రీనివాసరెడ్డి. కులకచర్ల,ప్రజా గొంతుక న్యూస్: వికారాబాద్ జిల్లా కులకచర్ల మండలం చెల్లాపూర్ గ్రామంలోసోమవారం రోజు జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ ఆదేశానుసారం మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ చెల్లాపూర్ పాఠశాలను మండల ఏపీఎం శ్రీనివాసరెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మధ్యాహ్నన భోజనాన్ని పరిశీలించారు.మెనూ ప్రకారం విద్యార్థులకి పెట్టే భోజనం వంట చేయడం జరిగిందా లేదా అని పరిశీలించారు.వంటకు ఉపయోగించే వంట సామగ్రిని పరిశీలించారు.ప్రతిరోజు మెను ప్రకారం రుచికరమైన భోజనం విద్యార్థులకు పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా స్టోర్ రూమ్ ని పరిశీలించి బియ్యం నాణ్యతను చెక్ చేశారు.తాజా కూరగాయలతోనే విద్యార్థులకు భోజనం పెట్టాలని ఆదేశించారు.పాఠశాలలో మొత్తం విద్యార్థుల సంఖ్య ఎంత అని,అందులో ఈరోజు ఎంతమంది విద్యార్థులు హాజరు అయినారని తెలుసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుప్పలి ఆనంద్ కుమార్,ఉపాధ్యాయులు శ్రీనివాసులు,దస్తయ్య,స్కావేంజర్ బాలయ్య,లక్ష్మి,సత్యమ్మ,విద్యార్థులు ఉన్నారు.



